

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 9-5-2025 పేజీలు: 8


### విశాఖలో క్రీడల అభివృద్ధికి

## పూర్తి సహకారం

### ఏపీ శాప్ చైర్మన్ రవినాయుడు




**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** విశాఖలో అన్ని రకాల క్రీడల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. క్రీడల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం వివిధ క్రీడా సంఘాల సమన్వయం ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వేసవి క్రీడా శిబిరాలు, క్రీడా రంగ అభివృద్ధి గురించి గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ , ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు , వీఎం ఆర్‌డిఏ కమీషనర్ కె.విశ్వనాథ్‌లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. క్రీడాభివృద్ధి సమీక్షా సమావేశంలో రవి నాయుడు మాట్లాడుతూ, విశాఖలో క్రీడల అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విశాఖను క్రీడా, పర్యాటక , సాంస్కృతిక కేంద్రంగా మలిచేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికోన్నత పాఠశాలల్లో క్రీడా సామాగ్రి కొనుగోలుకు రూ. 30 వేలు, ప్రాథమిక పాఠశాలలకు రూ. 17 వేలు (తరువాయి 2వ పేజీలో)

## పర్యాటక నగరానికి మరిన్ని సొబగులు




- ఏడాదిలో సిద్ధం కానున్న యూనిటీ మాల్
- హ్యాపీ సిటీకి తరలివస్తున్న దిగ్గజ సంస్థలు

(మేజర్ న్యూస్, రీజినల్ బ్యూరో చీఫ్)

పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖ నగరానికి భారీ పెట్టుబడులతో జాతీయస్థాయి దిగ్గజ సంస్థలు ముందుకు వస్తున్నాయి. హ్యాపీ సిటీగా గుర్తింపు పొందిన విశాఖ నగరంలో అత్యాధునిక మాల్స్ రూపుదిద్దుకుంటున్నాయి. గత ప్రభుత్వంలో శంకుస్థాపన జరిగిన అదేంటిది ఇనార్బిట్ మాల్, అదే ప్రభుత్వంలో నిర్మాణానికి దోచుకోలేని లులూ గ్రూప్, అదేవిధంగా మెగా మాల్ రానున్న సంవత్సర కాలంలో నగర ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం కలసి విశాఖకు అద్భుత వరాన్ని ఇచ్చాయి. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరు గడించిన వైజాగ్ లో ఎన్నో పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయి. ఇక కొత్తగా రావాల్సినవి కూడా వస్తున్నాయి. ఇప్పటికే విశాఖ సాగర తీరం వద్ద లులూ మాల్ అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటుంది. ఇపుడు మరో మాల్ కి ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి వేదికగా శ్రీకారం చుట్టారు. అదే యూనిటీ మాల్ . విశాఖలో బీచ్ రోడ్డులో రుషికొండకు కిలోమీటర్ దూరంలో మధురవాడ కొండ వాలు ప్రాంతంలో ఈ యూనిటీ మాల్ ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అయిదు ఎకరాల భూమిని కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం 172 కోట్లను 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణంగా (తరువాయి 2వ పేజీలో)







## రైల్వేలో కనిపించని స్వచ్ఛ భారత్

- వాల్తేరులో పట్టించుకోని ఉన్నతాధికారులు
- రైల్వేలో ఇష్టానురీతిన పారిశుద్ధ్య కాంట్రాక్టర్
- రూ. 16400 జీతానికి రూ. 8 వేలు మాత్రమే చెల్లింపు
- కాంట్రాక్టర్ తీరుతో భయాందోళన చెందుతున్న పారిశుద్ధ్య కార్మికులు




**విశాఖపట్నం, ఏప్రిల్ 8, మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కోసం ఎంత గొప్పగా చెబుతుందో...అంత దారుణంగా వాల్తేరు రైల్వే నిర్వహిస్తోంది. స్వచ్ఛ భారత్ కోసం భారతీయ రైల్వే రూ. కోట్లు వెచ్చిస్తుంటే...విశాఖలో మాత్రం పారిశుద్ధ్య కార్మికులను పూర్తి స్థాయిలో వినియోగించుకోకుండా అవినీతికి బాటలు వేస్తున్నారు. వాల్తేరు డీఆర్ఎం కార్యాలయంలోనే స్వచ్ఛభారత్ అమలు కావడం లేదంటే ఇక రైళ్లలో కంపు ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే అర్థమవుతోంది. విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు డీఆర్ఎం కార్యాలయంలో ఉద్యోగుల టాయిలెట్ల నిర్వహణకు రూ. 3 కోట్లతో భువనేశ్వర్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. ఒడిశాకు చెందిన ఆ కాంట్రాక్టర్ డబ్బులిచ్చే కార్మికులనే పారిశుద్ధ్య పనులకు ఔట్‌సోర్సింగ్ పనిలో పెట్టుకుంటున్నారు. వాస్తవానికి కాంట్రాక్టరే జీతాలుగా కార్మికులకు జీతాలు ఇవ్వాలి. కానీ ఈయన ముందుగానే కార్మికుల నుంచి దోచుకుంటున్నాడనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అలాగయితేనే పనిలో చేర్చుకుంటున్నారని చెబుతున్నారు. దీంతో రూ. 16,400 జీతానికి బదులు రూ. 8 వేలు మాత్రమే చెల్లిస్తుండడంతో అందుకు కొత్తగా ముందుకు వచ్చే కార్మికులు కనిపించడం లేదు. కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించకపోయినా ఏదో రోజు ఆ బకాయిలు రాకపోతాయా అని దాదాపు 26 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరీక్షిస్తున్నారు. వీరంతా డీఆర్ఎం కార్యాలయంలోని దాదాపు 80 టాయిలెట్లు, గార్డెనింగ్ పనులు చేపట్టేందుకు వీరిని నియమించుకున్నారు. కానీ నియామకం అయినప్పటి నుంచీ వీరికి అరకొరగా జీతాలు ఇస్తూ పనులు చేయిస్తున్నాడు. డీఆర్ఎం బంగ్లాతో పాటు ఒకరిద్దరు సీనియర్ అధికారుల బంగ్లాల్లో తప్పా దాదాపుగా రైల్వేలోని అన్ని టాయిలెట్లు కంపుకొడుతూనే ఉన్నాయి. ఏ అధికారి అయినా తనిఖీ చేస్తున్నాడంటే ఆ ఒక్క రోజూ మాత్రమే శుభ్రం చేసి నాఫ్తలీన్ గుండు మాత్రం టాయిలెట్లలో వేసి చేతులు దులుపుకుంటున్నారని రైల్వే ఉద్యోగులు నిట్టూర్చుతున్నారు. ఈ విధంగా పారిశుద్ధ్య పనుల్లో తీవ్ర నిర్లక్ష్యవైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నిర్లక్ష్యం కారణంగానే డీఆర్ఎం ప్రాంగణమంతా కంపు కొడుతోందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. వాల్తేరు డీఆర్ఎం కార్యాలయ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం కారణంగానే పారిశుద్ధ్య కాంట్రాక్టర్ నిర్వహణలో ఎలాంటి పురోగతి ఉండడం లేదంటున్నారు.

## నర్సీపట్నంలో వైసీపీకి భారీ షాక్

### ఎమ్మెల్యే పంచకర్ల ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీ చేరికలు



**నర్సీపట్నం మే 8 మేజర్ న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో పలువురు నాయకులు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో గురువారం పెందుర్తి కార్యాలయంలో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఇన్నం రమణ, నర్సీపట్నం వైసీపీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, నాతవరం మండలం వైసీపీ మాజీ యూత్ అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాస్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు బొగ్గు మోహన్, దుర్గా ప్రసాద్, అడ్డూరి రామారావు, దేవర సత్యనారాయణమూర్తి, మామిడి నాగమల్లేశ్వరితదితరులు నర్సీపట్నం (తరువాయి 2వ పేజీలో)

## యుసీడీ అధికారులతో మేయర్ సమీక్ష



**విశాఖపట్నం, మే 08: మేజర్ న్యూస్:** విశాఖ నగరంలో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు జీవీఎంసీ యూసీడీ విభాగం సకాలంలో అందించాలని, మహిళల ఆర్థిక పురోగతికి సహకరిస్తూ చిత్తశుద్ధితో అధికారులు విధులను నిర్వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) సత్యవేణి, ఇతర యు సి డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన ప్రజలకు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వాటిని సక్రమంగా అర్హులైన ప్రజలకు అందించి ప్రభుత్వానికి జీవీఎంసీకి మంచి పేరుతో పాటు మంచి పాలన అందించేందుకు యుసిడి అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి సహకరించాలన్నారు. నగరంలో ఏ ఏ కేటగిరీలో ఎన్ని ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఆరా తీశారు. నైట్ షెల్టర్లను రాత్రి 11 గంటల తర్వాత అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. నగరంలో ఉన్న 25 అన్నా క్యాంటీన్లను అధికారులు సందర్శించి భోజనం నాణ్యతను పరిశీలించాలని, నైట్ షెల్టర్ల తో పాటు అన్న క్యాంటీన్లను ఆకస్మికంగా తాను తనిఖీలు నిర్వహిస్తానని అధికారులకు మేయర్ తెలిపారు. అన్న క్యాంటీన్లో భోజనం చేసి భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానన్నారు. నగరంలో నిర్మించిన టిడ్కో గృహాలలో అనర్హులు ఉన్నారని చాలాచోట్ల టిడ్కో గృహాలు ఖాళీగా ఉన్నాయని మొత్తం టిడ్కో గృహాల జాబితా వాటి వివరాలు అందించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసిడి)ని ఆదేశించారు. కొంతమంది ఆర్పీలపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా ప్రజలకు మంచి సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని యు సి డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి. లక్ష్మి, సూర్య కళ, డిపిఓలు హనుమంతు శంకర్, సురేష్, డిప్యూటీ తహసిల్దారు నాగలక్ష్మి, ఏపిడీలు ఇతర యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26న 5వ జోన్ పరిధిలో బహిరంగ వేలం

**విశాఖపట్నం, మే 08: మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు మే 26, సోమవారం ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 26.05.2025, (సోమవారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,47,48,52,54, 55, 56, 57, 58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1 , 2 , 3 షాప్ లకు, వార్డు నెం 51లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్స్ (హాకర్ మండలం), అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

### కలెక్టరేట్ రక్తదాన శిబిరానికి
# విశేష స్పందన

**149 యూనిట్ల రక్తం సేకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ**

**రక్తదానం చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, డీఆర్వో భవానీ శంకర్**




**విశాఖపట్టణం, మే 8, మేజర్‌న్యూస్ :** జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులతో పాటు మొత్తం 149 మంది దాతలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గురువారం వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడె క్రాస్ సొసైటీలు జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో, జిల్లా పరిషత్ కూడలిలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేర్వేరుగా శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తదాన ఆవశ్యకతను తెలుపుతూ జిల్లా కలెక్టర్ పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కలెక్టరేట్ శిబిరంలో 143 మంది, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరుగురు రక్తదానం చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఆదిలీల ఫౌండేషన్, కలెక్టరేట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ అందరిలో స్ఫూర్తినింపారు. ఈ కార్యక్రమంలో ఇండియ్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, రావు, ఆదిలీల ఫౌండేషన్ ప్రతినిధి ఆదినారాయణ రాజు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, వైద్యాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సూర్యప్రకాష్



**విశాఖపట్టణం, మే 8, మేజర్‌న్యూస్ :** : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఆపరేషన్స్ డైరెక్టర్ గా టి వి సూర్య ప్రకాష్ గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1986 లో ఏపీఎస్ఈబి కేటీపీఎస్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా చేరిన సూర్య ప్రకాష్ వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తూ ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ హొదాలో 2021 లో పదవీ విరమణ చేసారు. ఈపీడీసీఎల్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి విద్యుత్ పంపిణీ వ్యవస్థ లో అతి కీలకమైన ఆపరేషన్ విభాగానికి డైరెక్టర్ గా నియమించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 1994 నుంచి 2011 వరకు ఆపరేషన్ విభాగంలో ఏఈ, ఏడిఈ, డిఈ గా ఉభయ గోదావరి జిల్లాలలోని నరసాపురం, పాలకొల్లు, భీమవరం, రాజమండ్రి ప్రాంతాలలోను, ఏలూరు, విశాఖపట్నం, రాజమండ్రి సర్కిళ్ల లో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా 2021 వరకు పని చేసిన అనుభవంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతోపాటు రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్, అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలకు 24%శ%7 3-ఫేస్ విద్యుత్ ను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సూర్య ప్రకాష్ ను సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు డి చంద్రం, టి వనజ అభినందించారు. సంస్థ సీజీఎం లు, ఉద్యోగులు, పలు యూనియన్, ఉద్యోగ సంఘాల నాయకులు సూర్య ప్రకాష్ కు అభినందనలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## పర్యాటక నగరానికి మరిన్ని సొబగులు

రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్ కోసం మంజూరు చేస్తోంది. దాంతో విశాఖలో మరో అద్భుతమైన ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుంది. ఈ ప్రాజెక్ట్ లో అనేక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. దీనిని జీ ప్లస్ 4 గా నిర్మించనున్నారు. ఇందులో మొదటి రెండు అంతస్తులలో ఏకంగా అరవై నుంచి అరవై అయిదు దాకా షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో ఆయా ప్రాంతాలకు ఉన్న భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తుల అమ్మకాలను ఈ షాపులలో చేయనున్నారు. ఇక మూడవ అంతస్తుని టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ నుంచి చూస్తే ఎదురుగా సముద్రం కనిపిస్తుంది. అలా సీ వ్యూని ఏర్పాటు చేయనున్నారు . దాంతో విశాఖకు వచ్చే పర్యాటకులకు ఇది మరో కొత్త టూరిజం స్పాట్ గా ఉండబోతోంది.

నాలుగవ అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లని ఏర్పాటు చేయనున్నారు . అలాగే రిటైల్ స్టోర్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ ఔట్‌లెట్లు, వినోద సదుపాయాలు, ఫిట్‌నెస్ సెంటర్లు, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు ఇలా ఈనాటి జనరేషన్ కి ఏమి కావాలో అన్నీ అక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఈ యూనిటీ మాల్ ని తీర్చిదిద్దనున్నారు. ఈ మాల్ పైన వచ్చే ఆదాయం ఆధారంగా కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా తీర్చేసి దానిని విశాఖకు శాశ్వత ఆస్తిగా మార్చనుంది. ఈ యూనిటీ మాల్ కి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయింది. 2026 మార్చి నాటికి యూనిటీ మాల్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. దీంతో సిటీ ఆఫ్ డెసిటీకి ఇది మరో కలికితురాయిగా నిలవనుంది. ఇదిలా ఉండగా కైలాసగిరి వద్దా నిర్మిస్తున్న ఇనార్బిట్ మాల్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చినాటికి ఈ మాల్ ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాగే స్థానిక మద్రిపాలెం హైవే వద్ద మెగా మాల్ నిర్మాణం చురుకుగా సాగుతోంది. ఈ మాల్స్ అన్ని అందుబాటులోకి వస్తే, విశాఖ పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.

## నర్సీపట్నంలో వైసీపీకి భారీ షాక్

జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో పంచకర్ల రమేష్ బాబును కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు అంకితభావంతో పని చేయాలన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచడ హరినాథ్ అల్లాడ సురేష్, గొలగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూర్తి సహకారం

మంజూరు చేస్తోందని రవి నాయుడు వెల్లడించారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి 'పి 4' విధానం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను దత్తత తీసుకుని వారి ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాల మైదానాల అభివృద్ధికి సహకారం అందించనున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేసవిలో జిల్లాలో గల పిల్లలకు శాప్ ద్వారా 50 వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ అవకాశాలలో నకిలీ సర్టిఫికెట్లతో వచ్చే క్రీడాకారులను అరికట్టాలని కోరారు. జిల్లాలో గల వివిధ సంఘాలకు గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . క్రీడా అకాడమీల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం అధికారులతో కలిసి వేసవి క్రీడా శిబిరాల క్రీడా కిట్లను విద్యార్థులకు అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బక్కన్నపాలెంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూ. 200 కోట్లతో అత్యాధునిక స్టేడియం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన ప్రకటించారు. క్రీడల అభివృద్ధి కోసం అన్ని క్రీడా సంఘాలు సహకరించాలని ఆయన కోరారు. కొమ్మాదిలో స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని స్టేడియంలను క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వేసవి క్రీడా శిబిరాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ, విశాఖలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులు క్రీడాకారులు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ కమీషనర్ కె. విశ్వనాథ్ , డి ఎస్ డి ఓ జూలియట్ , ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రజల భద్రతకు కొత్త దిక్సూచి

"సేఫ్ స్టే" మొబైల్ యాప్

- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించిన ఎస్పీ




**అనకాపల్లి, మే 8, మేజర్ న్యూస్:**ప్రజల భద్రత కోసం అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజల రక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న లక్ష్యంతో "సేఫ్ స్టే" ా(సముదాయాలను మెరుగైన నిఘాతో రక్షించటం) అనే ప్రత్యేక మొబైల్ యాప్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా హోటళ్లు, లాడ్జీలు, ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లలో తలదాచుకుంటున్న అతిథుల వివరాలను సురక్షితంగా నమోదు చేయవచ్చు అన్నారు. తద్వారా వారికి నేర చరిత్ర ఉన్నదా లేదా అనే విషయాన్ని పోలీసు డేటాబేస్‌తో సరిపోల్చి, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకునే వీలుంటుందని, ఇది నేరాలు అడ్డుకునే దిశగా కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో "సేఫ్ స్టే" యాప్ వినియోగ విధానం, దాని అమలు సంబంధిత మార్గదర్శకాలు, తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు ఈ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా చేపట్టాల్సిందిగా ఎస్పీ ఆదేశించారు. "ప్రజల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత" అని ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్/సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు, ఎస్సై సురేష్ బాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ప్రసన్న వినాయక గుడి ప్రారంభోత్సవం

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, మే 8, మేజర్‌న్యూస్:**ని ముసిడిపల్లి పంచాయతీ శివారు శ్రీకృష్ణ కాలనీలో శ్రీ ప్రసన్న వినాయకుని గుడి ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులతో వినాయకుని గుడి కిటకిటలాడింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. స్థానిక మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద తన వంతు సహాయంగా వినాయకుని గుడి నిర్మాణానికి రూ. లక్ష 50 వేల రూపాయలు శ్రీకృష్ణ యూత్ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవిందతో పాటు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మాజీ సర్పంచులు రాయవరపు సాంబమూర్తి, బొడ్డు చిన వెంకటరావు, ఏ కొత్తపల్లి మాజీ సర్పంచ్ పెద్దాడ వెంకటరమణ, వార్డ్ మెంబర్ ఎలమంచిలి సతీష్, శ్రీకృష్ణ యూత్ సంఘం సభ్యులు స్వామివారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## వి ఆర్ సమ్మర్ క్యాంపులో పిల్లలకు పోషకాహారం అందుచేత



**అచ్చుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** వీఆర్ సమ్మర్ క్యాంప్ కోచ్ వెంకట్ ఆధ్వర్యం భోగాపురం క్రీడ ప్రాగణంలో పిల్లలకు క్రీడలు నిర్వహిస్తున్నాము. గత ఏడు రోజులుగా జరుగుతున్న ఈ క్యాంపు కి శ్రేయోభిలాషుల సహకారంతో పిల్లలందరికీ పౌష్టికాహారం అందిస్తున్నాము . ఈరోజు ఉదయం క్యాంప్ కి హాజరైన పిల్లలందరికీ డాక్టర్ ధర్మ రెడ్డి వెంకట్ కిషన్ హాస్పిటల్ వారి యొక్క సహకారంతో పిల్లలకు వయసుకు తగ్గ హైట్, వెయిట్ పరిశీలించి ఏ విధమైన ఆహారం తీసుకోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. రాగి పిండి తో చేసిన అంబలి, చోడి పిండి అట్లు, బెల్లం తో చేసిన పదార్థాలు, ఇంట్లో చేసిన పిండి వంటలు మరియు పాలు, ఉడకబెట్టిన కోడిగుడ్లు, ఆకుకూరలు , పుష్కలంగా పిల్లలు తినాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ సభ్యులు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మే 20వ తేదిన బేవరేజెస్ హమాలీల సమ్మె

**అనకాపల్లి, మే 8, మేజర్‌న్యూస్:** లెబర్ కోడ్స్ రద్దు చేయాలని, బేవరేజెస్ హమాలీలకు గత దిగుమతి కూలిరేట్ల ఒప్పందం 2025 మార్చి 31 తో ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి కొత్త రేట్లు పెంచి అమలు చేయాలని కోరుతూ



ఈనెల 20వ తారీఖున సమ్మె చేస్తున్నమని తెలియజేస్తూ సమ్మె నోటీసును డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్ కి ఎ.పి.బి.సి.ఎల్, ఐ.ఎం.ఎఫ్.ఎల్.డిపోస్ హమాలీ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, అధ్యక్షులు, జె కనక రమణ, కార్యదర్శి కే కొండలరావు అధ్వర్యంలో గురువారం అందజేసారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గంట శ్రీరామ్ మాట్లాడుతూ బేవరేజెస్ హమాలీల శ్రమ ఫలితంగా స్థానిక సంస్థలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, మధ్యం కంపెనీల యజమానులకు కోట్లాది రూపాయాలు ఆదాయాలు సమకూరుతున్నాయని, అయినప్పటికీ హమాలీలకు పిఎఫ్. ఇఎస్ఐఐ అమలు చెయ్యటంలేదు అన్నారు. బేవరేజెస్ హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారానికి మే 20 వ తేది జరుగుతున్న దేశవ్యాపిత సమ్మెలో పాల్గొనాలని మా సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి బేవరేజ్ డిపో మేనేజర్ విజయ్ కుమార్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలని, ఎపిఎస్టిసిఎల్ హమాలీలకు వెంటనే దిగుమతి కూలిరేట్లు పెంచాలని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఠా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలి, అసంఘటిత రంగ కార్మికులకు సాంఘిక భద్రతా చట్టం 2008 అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి, బేవరేజెస్ హమాలీలకు గుర్తింపుకార్డులు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.కనక రమణ అధ్యక్షులు కె.కొండారావు కార్యదర్శి, జి.మణిరాజు, సూరి నాయుడు, టి.పైడిరాజు, అప్పలరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రపల్లి రామాలయం ఆలయ శిఖరం పై పసిడి కలశం స్థాపన



**మునగపాక మే 8, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి పెద రామాలయం నందు గురువారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణతో ఆలయం శిఖరంపై పసిడి కలశం స్థాపించారు, ఈ సందర్భంగా పథకం శెట్టి రామ జోగినాయుడు మాట్లాడుతూ పూర్వం నుంచి వస్తున్న సాంప్రదాయాలకు అనుకూలంగా ఆలయ శిఖరంపై పసిడి కలశం శంకుస్థాపన గ్రామ పెద్దలందరూ సహకారంతో కార్యక్రమం నిర్వహించామన్నారు, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర సింగరావు, గ్రామ నాయకులు బొడ్డేడ సత్యనారాయణ, కొణతాల శివరామకృష్ణ, కాండ్రేగుల నూక అప్పారావు, మల్ల శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఏ సంబంధించి నాలుగు మండలాల నాయకులతో సమావేశం

- ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



**అచ్చుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం అచ్యుతాపురం ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్ లో. డి ఆర్ డి ఎ సంబంధించిన.నాలుగు మండలాలు నాయకులతో అవగాహన సదస్స.ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎలమంచిలి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఎ) ద్వారా అమలు చేయబడే కొన్ని ప్రధాన పథకాలు:

**ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీన్):**గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇళ్లను నిర్మించేందుకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

**జల్ జీవన్ మిషన్:**ఎలమంచిలి నియోజవర్గం లో.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు సహాయపడుతుంది.

**ఆసరా పెన్షన్:** పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్లు అందిస్తుంది. చంద్రన్న బీమా: అసంఘటిత కార్మికుల కుటుంబాలకు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు ఆర్థిక సహాయం అందిస్తుంది. **కమ్యూనిటీ డెవలప్‌మెంట్:** వెనుకబడిన వర్గాల ప్రజలందరికీ అన్ని అంశాల్లో సాధికారత కల్పించడం కోసం పనిచేస్తుంది. ఎలక్ట్రికల్ సంబంధించిన పథకాలు వివిధ అన్ని శాఖలు పథకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో.. అధికారులు నాలుగు మండలాలు నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ఇంటిలో సోదాలపై నిరసన

- తహసిల్దార్ కు వినతి

అందజేసిన జర్నలిస్టులు



**దేవరాపల్లి, మే 8, మేజర్‌న్యూస్:** సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే దేవరాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీ ల్దార్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వానికి నచ్చని వార్తలు వస్తే మీడియాను బెదిరించే ధోరణిలో పాలకులు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వాలే కాలరాయడం బాధాకరమని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామరాజు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ సభ్యులు పి.గణేష్, గెడ్డం నాగేష్, పి. నానాజీ (గున్నయ్య శెట్టి), రొప్పల రాజు తదితరులు ఉన్నారు.

## శాఖా గ్రంథాలయంలో మాస్ రీడింగ్ లో పిల్లలకు అవగాహన

**నర్సీపట్నం, మే 8, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రామ్ కొనసాగింది. గ్రంథాలయధికారిణి దమయంతి పిల్లలచేత మాస్ రీడింగ్ చేయించారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక వ్యాయామం ఎంతో అవసరమని రాష్ట్ర ఉత్తమ వ్యాయామ అవార్డు గ్రహీత . ప్రభాకర్ అన్నారు. సులువైన కసరత్తులు చేయించారు. ప్రతిరోజు వ్యాయామం చేయుటవలన అనారోగ్యంనకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నదానిని కథ ద్వారా పిల్లలకు వివరించారు. పిల్లలకు కొంతసేపు తమకు వచ్చిన డ్రాయింగ్ వేయించారు. పిల్లలందరూ చురుకుగా పాల్గొన్నారు. నిన్నటి దినమున విద్యార్థులకు జరిపించిన పరీక్షలో భాగంగా 1, 2, 3 లతో పాటు 10 కాన్సలేషన్ బహుమతులను ప్రముఖ వ్యాపారావేత్త వెలగా. నారాయణరావు దంపతులు అందించారు.ఈరోజు వెలగా. నారాయణరావు కోడలు(అమెరికా)జన్మదినం సందర్భంగా వేసవి శిక్షణ శిబిరం లో పాల్గొనుచున్న విద్యార్థులమధ్య కేక్ కటింగ్ కార్యక్రమంను జరిపించి, నారాయణరావు దంపతులు విద్యార్థులందరికి. కేక్స్ బిస్కెట్స్ , మిక్సచర్ ప్యాకెట్స్ పంచారు. దాతలకు గ్రంథాలయధికారిణి దంపతులు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంనకు 50 మంది విద్యార్థులు హాజరైయ్యారు.



## క్వాలిటీ ద్రవ జీవామృతం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, మే 8, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామానికి చెందిన మహిళా రైతు బొంగు గౌరీ వద్ద గురువారం ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ద్రవ జీవామృతం తయారీ ప్రదర్శనను నిర్వహించారు ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఎల్ టు వై. సత్యనారాయణ రైతులకు ఈ విధానం గురించి వివరించారు ద్రవ జీవామృతం తయారీకి ఆవు మూత్రము, ఆవు పేడ, బెల్లం, శనగపిండి, పుట్ట మట్టి తదితర పదార్థాలను తీసుకొని నీటిలో కలిపి ఆరు రోజులపాటు మురగ పెట్టాలి. ఈ విధంగా సిద్ధమయ్యే ద్రవ జీవామృతం నాణ్యతతో కూడినది అయి, పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఈ ద్రవాన్ని నువ్వులు, పెసరపంటలు మరియు కిచెన్ గార్డెన్‌లలో పెరట తోటలపై పిచికారీ రూపంలో వాడుకోవచ్చు. దీని వలన పంటలు ఆరోగ్యంగా పెరిగి, నీటి ఎద్దడి పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం కలుగుతుందని ఆయన తెలిపారు. రైతులంతా ఈ ప్రకృతి ఆధారిత విధానాన్ని స్వీకరించి వ్యవసాయంలో ఖర్చులను తగ్గించుకోవాలని ఆయన సూచించారు.

### దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణంతో

## అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, మే 8, మేజర్ న్యూస్:** భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, డ్రోన్స్, బాంబ్, డాగ్ స్క్వాడ్తో తనిఖీలు ముమ్మరం చేసి, ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తమైనట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 8న తెలిపారు. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో జిల్లాలో ముఖ్య ప్రాంతాలు, తీర ప్రాంతాల్లో అప్రమత్తమై, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించుటకు తనిఖీలు ముమ్మరం చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూలు, చింతపల్లి లైట్ హౌస్, తీర ప్రాంతంలోని గ్రామాల్లోను మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి, తీరప్రాంత గ్రామస్థులను అప్రమత్తం చేసామన్నారు. అంతేకాకుండా, కోరుకొండ సైనిక్ స్కూలు, అధికార భవనాలు, చింతపల్లి లైట్ హౌస్ తోపాటు మరియు ఇతర తీరప్రాంత గ్రామాలైన తిప్పలవలస, ముక్కాం, నీలగెడ్డపేట, పాద్దూరు, చేపల కంచేరులో డ్రోన్స్, డాగ్స్, బాంబు స్క్వాడ్స్ తనిఖీలు చేపట్టామన్నారు. సముద్రంలో చేపల వేట పై నిషేదం ఉన్నందున మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని, తీర ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే షిప్పులు, అనుమానస్పద వ్యక్తులు ఎదురుపడితే సమాచారాన్ని మెరైన్ లేదా స్థానిక పోలీసులకు అందించాలని కోరామన్నారు. యుద్ధ ప్రభావం తీర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై, మెరైన్ పోలీసుల సహకారంతో పటిష్టమైన భద్రత చర్యలుచేపట్టడంతోపాటు, తీరప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, మెరైన్ సిఐ బి.వి.జె.రాజు, భోగాపురం రూరల్ సీఐ జి. రామకృష్ణ, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, పలువురు ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, మెరైన్ పోలీసులు, డాగ్, బాంబ్ స్క్వాడ్స్, డ్రోన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విలేకరులు



**బొబ్బిలి, మే 08: మేజర్ న్యూస్:** సాక్షి దినపత్రిక ఎడిటర్ శ్రీ ఆర్ ధనంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు దాడి చేయడానికి నిరసిస్తూ బొబ్బిలి తహసిల్దార్ ఎం. శ్రీను కు కార్యాలయం లో వినతి పత్రం అందజేయడమైనది. విజయవాడలోని ఎడిటర్ స్వగృహంలో గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సోదాలు విధ్వంసం చేశారు. పత్రికా రంగంపై ఇటు వంటి దాడులు శోచనీయమైన సంఘటనలని బొబ్బిలి పాత్రికేయులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి: ఎమ్మెల్యే బేబినాయన



**రామభద్రపురం, మే 8 మేజర్ న్యూస్ :** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన సూచించారు. మండల పరిధిలోని కొట్టక్కి సచివాలయాన్ని గురవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అలాగే కొత్త పెన్షన్లు ఎన్ని మంజూరయ్యాయని పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్కుమార్ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సచివాలయంలో ప్రస్తుతంఅందుతఎన్న సేవలు, తదితర వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




## సమయ పాలన పాటించని ఉద్యోగులు.. చోద్యం చూస్తున్న అధికారులు

- మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు ఇష్టా రీతిలో విధుల నిర్వహణ
- పరిపాలన అధికారి మినహా ఎంపీడీవో సైతం ఉద్యోగుల సమయపాలనకు దూరం
- ఇది మండల పరిషత్ ఉద్యోగుల పరిస్థితి



**పూసపాటిరేగ, మే 8, మేజర్ న్యూస్:** మండలానికి ఆదర్శంగా ఉండాల్సిన మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు విధిల నిర్వహణలో సమయపాలన పాటించడంలో అలసత్వం వహిస్తున్నారు. మండల పరిషత్తు కార్యాలయం లో పనిచేస్తున్న ఉద్యోగులంతా విశాఖపట్నం, విజయనగరం వంటి ప్రాంతాల నుంచి ప్రతిరోజు విధులను నిర్వర్తిస్తుండడంతో సమయపాలన విషయంలో గాలికి వదిలేస్తున్నారు. సమయానికి రాకపోతే తమను అడిగే వారు ఎవరు ఉంటారు అన్న ధీమాతో కార్యాలయ ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10:30 గంటలకు రావలసిన కార్యాలయ ఉద్యోగులు ఆ దిశగా విధులను నిర్వర్తించటం లేదు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యాలయ ఉద్యోగుల పరిస్థితి పరిశీలించగా మండల పరిషత్ పరిపాలన అధికారి వైయస్సార్ నాయుడు మినహా ఎంపీడీవో రాధిక సైతం అనుకున్న సమయానికి రాకుండా ముఖం చాటేశారు. మిగిలిన కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ సైతం సమయపాలన విషయంలో వెనకడుగు వేస్తూనే వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో రాధిక విశాఖపట్నం జిల్లా పెందుర్తి నుంచి ప్రతిరోజు రాకపోకలను సాగిస్తుండగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ కూడా విశాఖపట్నం నుంచి రాకపోకలను సాగిస్తూ వస్తున్నారు. మిగిలిన వారు కూడా విజయనగరం నుంచి రాకపోకలను సాగించడం అనుకున్న సమయానికి విధులను నిర్వర్తించక పోవడంతో వివిధ సమస్యల మీద వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి ఇబ్బందికరంగా మారుతుంది. ఇదే కాంప్లెక్స్ లో ఉన్న విద్యా వ్యవసాయ శాఖలతోపాటు ఉపాధి హామీ, వెలుగు అంటే కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు కూడా ఇదే పందాను అనుసరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులే సమయపాలన పాటించుకుంటే గ్రామాల్లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది కి ఎలా ఆదర్శంగా ఉంటారన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. సర్కార్ ఉద్యోగులకు వారి డిమాండ్లను సకాలంలో స్పందించుకుంటే నల్ల బ్యాడ్జీలను పెట్టి నిరసనలు తెలిపే ఉద్యోగులు ప్రభుత్వ జీతాలను తీసుకుంటూ సమయపాలన పాటించకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ వివిధ పనుల మీద వచ్చిన వారు గుసగుసలాడడం గమనార్హం. ఈ విషయమై వీధిలకు సకాలంలో వచ్చిన పరిపాలన అధికారి వైయస్సార్ నాయుడు ను వివరణ కోరగా తాను మాత్రం సమయపాలన పాటిస్తానని ఇతరుల విషయంలో తానేమి చెప్పగలను అంటూ సమాధానం దాటు వేసే ప్రయత్నం చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు



**బొబ్బిలి,మే 08: మేజర్ న్యూస్:** మే 20 మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు కమిషనర్ ఎల్ రామలక్ష్మి కి ఇవ్వడం జరిగిందని సిఐటియు నాయకులు తెలిపారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికి మే 20 జరగనున్న దేశవ్యాప్త సమ్మెతో పాటు స్థానిక డిమాండ్లు పరిష్కారానికి సమ్మె నిర్వహించుట గురించి సమ్మె నోటీసు కమిషనర్ గారికి ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ మన దేశంలో స్వతంత్రం రాకపూర్వమే బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 వర్క్ మాన్ కాంపెన్సేషన్ యాక్ట్ 1923 వేతనాలు చెల్లింపు చట్టం 1935 తో సహా కనీస వేతనాలు చట్టం. 1948 బోనస్, గ్రాడ్యుటీ, పిఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ గా మార్చివేసింది. ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తాయి సంఘం పెట్టుకునే హక్కును సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయి. ఉద్యోగ విధానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చివేస్తాయి. వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారు. ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఈ క్రింది డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలి. 1 కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి, 2 ఆప్కాస్ ప్రైవేట్ ఏజెన్సీలను అనుమతించవద్దు, 3. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 4. డెత్, సిక్, మరియు ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి. 5. వయోపరిమితే 62 ఏళ్లకు పెంచాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యుటీ చెల్లించాలి. 12వ పిఆర్సి కమిటీని వెంటనే వేయాలి. ఈ డిమాండ్ల సాధనకై సమ్మె చేపడుతున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి గౌరేష్ జె. రామారావు కమిటీ సభ్యులు బి యుగంధర్ జి వాసు జి శంకర్రావు కార్మికులు పాల్గొన్నారు.




## 63 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ అభివృద్ధి



**మెలియాపుట్టి, మే 8, మేజర్‌న్యూస్:**ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండల కేంద్రంలో పారిశ్రామిక వాడకు రూ.6.28 కోట్లతో 63 ఎకరాల్లో పార్కుకు పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ లతో కలసి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 175 శాసన సభ నియోజక వర్గాల్లో నియోజక వర్గానికో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తూ చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మొదటి దశలో పలాస, పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. ముఖ్యమంత్రి ఆశిస్సులతో పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టిలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్క్ లు ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే వలసలు నివారించుకోవచ్చన్నారు. పార్క్ కు కేటాయించిన స్థలంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. సూక్ష్మ మరియు మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అందరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పాతపట్నం వెనుకబడి ఉందని పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. ఐదు మండలాల్లో ఉన్న ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమవంతు కృషి చేస్తామన్నారు. మూలపేట పోర్టుకు మెళియాపుట్టి రహదారిని అనుసంధానం చేస్తామన్నారు. ఐటిడిఏలో డోలీ వ్యవస్థ తొలగించే విధంగా రహదారులు అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటిడిఏ కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడడమైనదని ఈ ప్రాంతంలో ఐటిడిఏ ఏర్పాటు చేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్. ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ,టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, జడ్పీటీసీ గూడ ఎండియ్య, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సలాన మోహనరావు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి,అధికారులు,కూటమి నాయకులు ఉన్నారు.

## శ్రీకాకుళం పై టెక్కలి జట్టు విజయం



**ఆమదాలవలస, మే 8, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ 2025 టీ -20 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్ లో శ్రీకాకుళం జట్టుపై టెక్కలి జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న శ్రీకాకుళం జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తిగా ఆడలేక పోయారు. 12.2 ఓవర్లలో 66 రన్లు చేసి ఆల్ అవుట్ అయ్యారు. రెండవసారి బ్యాటింగ్ ప్రారంభించిన టెక్కలి జట్టు 6.2 ఓవర్లలో 67 పరుగులు చేసి విజయం చేజిక్కించుకున్నారు. సిఎంసిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాములు, జలుమూరు కౌశిక్ చేతుల మీదుగా అభినందనలు తెలిపారు. అలాగే ఆట ప్రారంభానికి ముందు ఆటగాళ్లతో నిర్వాహకులు ఆపరేషన్ సింధూర కు మద్దతు పలికి జైహింద్ అంటూ నినాదాలు చేశారు. పహల్గామా దాడికి ప్రతీకర చర్య ఆపరేషన్ సింధూరం ప్రధాని మోడీ నిర్వహించటం దేశం గర్వించదగ్గ చర్యని క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకు మద్దతుగా జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జై హింద్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### - పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష
### - రామకృష్ణపురంలో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన

**పలాస,మే 8,మేజర్‌న్యూస్:** అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస మండలం రామకృష్ణపురంలో మైక్రో, స్మాల్, మిడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) పార్క్‌కు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047ను సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన దశలవారీ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఓ ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నారు.పలాసలోని ఈ పార్క్ యువతకు ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు అందిస్తుందని చెప్పారు.ఎంఎస్ఎంఈ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. "ఇప్పటి నుంచే సంపద సృష్టించే దిశగా ఆలోచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విశిష్టత.ఉద్యోగాల కోసం వెతకడం కాదు,ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ప్రజలను తీసుకెళ్లాలన్నదే సీఎం ఆలోచన" అని పేర్కొన్నారు.రాబోయే ఐదేళ్లలో పలాస పారిశ్రామికంగా గుర్తింపు పొందేలా ఈ పార్క్ మార్గం చూపుతుందన్నారు.

**60 ఎకరాల్లో పార్క్,రూ.12.50 కోట్లతో అభివృద్ధి.**

ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జయచంద్ర వివరాలు తెలుపుతూ "రామకృష్ణపురం గ్రామంలో 60.84 ఎకరాల భూమిని పార్క్ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఏపీఐఐసీ కి అప్పగించింది.కేంద్ర ఎంఎస్ఎంఈ మౌలిక వసతుల అభివృద్ధి పథకంలో భాగంగా రూ.12.50 కోట్ల వ్యయంతో 76 పారిశ్రామిక ప్లాట్లతో ఈ పార్క్‌ను అభివృద్ధి చేస్తాం.ప్రాజెక్టుకు 70 శాతం నిధులు కేంద్రం,30 శాతం రాష్ట్రం ఇస్తాయి.రూ.96 కోట్ల పెట్టుబడితో యూనిట్లు వస్తే,1500 మందికి ప్రత్యక్షంగా,మరో 500 మందికి పరోక్షంగా




ఉపాధి లభిస్తుంది"అని తెలిపారు.ఈ పార్క్‌లో ప్లాస్టిక్ రీసైక్లింగ్, గ్రాన్యూల్స్,ఇంజనీరింగ్,ఫుడ్ ప్రాసెసింగ్, కారుగటెడ్ బాక్స్‌లు,డ్రై వాష్ యూనిట్లు, పేపర్,ప్యాకింగ్ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. స్టార్టప్స్,చిన్న పెట్టుబడిదారులకు ఇది వరంగా మారుతుందని పేర్కొన్నారు.

**ప్రక్రియ లోపాల్లేకుండా - రెవిన్యూ డివిజనల్ అధికారి.**

పలాస రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ..ఈ పార్క్ ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.పార్క్‌లో రోడ్లు,డ్రైనేజీలు, కరెంట్,నీటి వసతి వంటి మౌలిక వసతులు పూర్తిగా సిద్ధం చేస్తాం.పరిశ్రమలు సులభంగా ఏర్పాటయ్యేలా సింగిల్ విండో ద్వారా అన్ని అనుమతులు పొందే అవకాశముంటుంది. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సమర్పించి దరఖాస్తు చేసుకోవచ్చు ప్లాట్ల ధరలను ప్రభుత్వం త్వరలో నిర్ణయించి,అప్లికేషన్ ప్రక్రియను వెబ్‌సైట్ ద్వారా ప్రారంభిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కే. రూపవతి,ఏపీఐఐసి అధికారులు,పరిశ్రమల శాఖ సిబ్బంది,పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి,రైస్ మిల్లర్లు,కాష్యూ అసోసియేషన్ ప్రతినిధులు,పలాస కాశీబుగ్గ కు చెందిన ఒత్సాహిక పారిశ్రామిక వేత్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కు సంపూర్ణ మద్దతు

### - ఉగ్రవాద అణిచివేతలో భారత్ విజయం సాధిస్తుంది
### - వైఎంసీఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు




**నరసన్నపేట, మే 8, మేజర్ న్యూస్:**పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలు తుద ముట్టించేందుకు భారత సైనిక సేనలు చేపట్టిన "ఆపరేషన్ సింధూర్ "కు మద్దతుగా నరసన్నపేట కళాశాల మైదానంలో వై ఎం సి ఏ ఆధ్వర్యంలో, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, క్రీడాకారులు భారత్ మాతకు జై, వందేమాతరం, జయహో భారత్ నినాదాలతో బుధవారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎంసిఎ సెక్రటరీ, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలపై భారత సైన్యం, భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, పాకిస్తాన్ కి తగిన గుణపాఠం చెప్పాలని, భారత సైన్య పోరాటాలకు దేశ ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని, ఉగ్రవాద చర్యలకు ఊతమిస్తూ, ప్రపంచ శాంతికి అశాంతిగా నిలిచిన పాకిస్తాన్ కు సరైన గుణపాఠం చెప్పేందుకు ప్రయత్నిస్తున్న భారత సైన్యానికి భారత ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని, సైన్యానికి తోడుగా ప్రజలందరూ సమైక్యతా భావాన్ని కలిగి ఉన్నారని, అందరి ఆశీర్వాదాలతో భారత్ ఉగ్రవాద మూకలపై విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. ఈ ర్యాలీలో నరసన్నపేట పట్టణంలోని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను..



**నరసన్నపేట, మే 8, మేజర్‌న్యూస్:** మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు చెందిన ఎల్ ఐ సి ఉద్యోగులందరూ పాల్గొంటున్నట్లు స్థానిక బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు ఆర్. సురేష్ బాబు తెలియచేసారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి, ఎల్ ఐ సి లో ప్రభుత్వ వాటాల అమ్మకానికి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యీ సమ్మె జరుగుతున్నదని తెలిపారు. ఇన్సూరెన్స్ ప్రీమియములపై జిఎస్టీ ఎత్తివేయాలని, 3,4 తరగతుల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, కొత్త పెన్షన్ పథకం రద్దుచేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలోని ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు, ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొంటున్న యీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రజలందరూ బలపరచాలని ఆయన కోరారు.స్థానిక ఎల్ ఐ సి బ్రాంచ్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో సమ్మె పోస్టర్ విడుదల చేసారు.



## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం- ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస, మే 8, మేజర్ న్యూస్టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసమే గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో మెట్టెక్కివలసకు చెందిన 9, 10, 11 వార్డులలో టిడిపి కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు గురువారం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. వాఆయన మాట్లాడుతూ టిడిపిలో సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని వివరించారు. ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించడమే టిడిపి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రజలకు వివరించారు. టిడిపి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డు ఇంచార్జ్ ఎన్ని శ్రీదేవి, బమ్మిడి రాజేంద్ర, గురుగుబెల్లి మురళి, రాడ విజయ్ కుమార్, నాగళ్ళ మురళి, బరాటం వైకుంఠరావు, బోనెల అప్పారావు, చౌదాల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు

## కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి

# మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, మే 08: మేజర్ న్యూస్:** విశాఖ నగరాభివృద్ధి ధ్యేయంగా నగరంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని వెంకోజిపాలెం కొండ వాలు ప్రాంతాలలో పలు రక్షణ గోడల నిర్మాణానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, స్థానిక కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు పలు కంపెనీలను నగరంలో నెలకొల్పుతున్నారని తెలిపారు. వెంకోజి పాలెం కొండ వాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు చాలా అవసరం ఉన్నందున కార్పొరేటర్ సూచనల మేరకు 15వ వార్డులో రూ. 3.5 కోట్ల అంచనా వ్యయంతో పలు కొండ వాలు ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. ఈ రక్షణ గోడల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి సంబంధిత కాంట్రాక్టర్లు అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడవ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వహక ఇంజనీరు గంగాధర్, సచివాలయం కార్యదర్శులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ దొంగల అరెస్ట్



**లక్కవరపుకోట, మే 8, మేజర్ న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం లోని వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా వరుసగా ట్రాన్స్ఫార్మర్ లు మోటార్లు దొంగిలిస్తున్నా ఆరుగురు ముఠా ను పోలీసులు పట్టుకున్నారు వారిని ఎల్ కోట పోలీస్ స్టేషన్లో రురల్ సి ఐ ఎల్ అప్పలనాయుడు మూడు మండలాల ఎస్ ఐ ల సమక్షములో విలేకర్ల ముందు గురువారం ప్రవేశపెట్టారు ఈ సందర్బంగా సి ఐ మాట్లాడుతూ పాటూరు సమీపంలో వీరు ఇంతవరకు దోగిలించిన సొత్తును ఒక ఆటో లో వేసుకుని విశాఖపట్నం తరలించే ప్రయత్నం చేస్తుండగా ముందస్తు సమాచారం మేరకు ఎల్ కోట ఎస్ ఐ నవీన పడాల్ వేపాడ ఎస్ ఐ సుదర్శన్ లు మాటు వేసి పట్టుకున్నారని వీటి విలువ 5 లక్షలు ఉంటుంది అన్నారు వీరు వివిధ ప్రాంతాలలో మొత్తం 15 ట్రాన్స్ఫార్మర్స్ దొంగిలించి వాటిలోని కాపర్ ని తొలగించి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారని సి ఐ తెలిపారు పట్టు బడిన వారిలో 5 గురు వ్యక్తులు వేపాడ మండలం పాటూరు కాగా ఒకరు బొద్దాం గ్రామాలకి చెందిన వారు వీరిలో 26 ఎల్ల లోపు యువకులే కావడం విశేషం వీరి పై కేసు నమోదు చేసి కోర్ట్ లో హజరు పరుస్తాము అని సి ఐ తెలిపారు ఈ సందర్బంగా చాకచల్యంగా ముద్దాయిలను పట్టుకున్న ఎస్ ఐ లను పోలీస్ సిబ్బందిని సి ఐ అభినందించారు దొంగతనాలు ఇతర అసాంగిక కార్యకలాపాలకు పాల్పడి యువత ప్రక్కదారి పడితే ఎదో రోజు పోలీసులకు పట్టుబడితే ఇంక వారి భవిష్యత్తు ఇబ్బందుల్లో పడుతుందని కనుక తప్పుడు మార్గాల్లో డబ్బులు సంపాదించాలి అనే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు

# శ్యామలాంబ ఉత్సవంలో శిథిలావస్థ భవనాలపై యాత్రికులు ఎక్కకుండా చూడాలి

## ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ శోబిక



**పార్వతీపురం, సాలూరు మే 8, మేజర్ న్యూస్ :** సాలూరు శ్యామలంబ జాతరలో శిథిలావస్థ భవనాలపై యాత్రికులు ఎక్కకుండా చూడాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ శోబిక అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం సంబంధిత అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ టెలికాన్ఫరెన్సో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవం మే 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఈ ఉత్సవాన్ని జరుపుతున్నారని, ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. సిరిమాను ఉత్సవం లో శిథిలావస్థ భవనాలపైన ప్రజలు ఎక్కి అవకాశాలు ఉంటాయని అటువంటి భవనాలను గుర్తించి వాటి పైకి ఎక్కడాన్ని నిషేదించాలని ఆమె అన్నారు. మూడు రోజుల పాటు తాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా జరుపుటకు, పూర్తి స్థాయి పారిశుధ్యం నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పరిస్థితిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పండుగకు సుమారు 10 లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా ఉందని అన్నారు. సిరిమాను ఉత్సవానికి గుర్తించిన మార్గంలో ఎక్కడా గతుకులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సిరిమాను రథం చుట్టూ సరైన రక్షణకు సిబ్బంది ఉండాలని, మద్యం సేవించిన వారు దగ్గరకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆరు వైపుల నుండి పట్టణంలోకి ప్రవేశించే వాహనాల పార్కింగ్ కోసం ఐదు ప్రదేశాలను గుర్తించడం జరిగిందని వాటి వద్ద విద్యుత్ కాంతుల ఏర్పాటు, చదును చేయడం జరగాలని అన్నారు. బస్సులు ఆర్ టి సి కాంప్లెక్స్ వరకు కొన్ని రూట్ల నుండి వస్తాయని, మక్కువ తదితర రూట్లలో వచ్చే బస్సులు, వాహనాలు పట్టణంలోకి వచ్చే అవకాశాలు లేవని చెప్పారు. వాటిని పార్కింగ్ స్థలాల్లో ఆపడం జరుగుతుందని, అచ్చట నుండి ఆటో లలో పట్టణంలోకి రావలసి ఉంటుందన్నారు. ఆటోలు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని ఆమె స్పష్టం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటిని రెండు పూటలా సరఫరాకు చర్యలు చేపడుతున్నామని, రెండు ట్యాంకర్ల ద్వారా నిత్యము సరఫరా చేయుటకు కూడా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు ఆయన చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు 119 మంది సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, మరో 80 మంది సిబ్బంది అవసరమని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు ఆరు రూట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుత మూడు ట్రాక్టర్లు ఉన్నాయని, మరో ఐదు ట్రాక్టర్లు అవసరమని చెప్పారు. 50 మొబైల్ మరుగుదొడ్లను 16 ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆర్ టి సి 10 రూట్లలో 148 బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్ టి సి అధికారులు తెలిపారు. పట్టణంలో గుర్తించిన 14 ప్రదేశాల్లోవైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేస్తోంది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి మూడు 108 వాహనాలను, 5 ఫీడర్ అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డి శివ కుమార్ తెలిపారు. మద్యం నియంత్రణకు 5 చెక్పోస్టులను ఏర్పాటు చేశామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. ఒక రిజర్వ్ పార్టీ మరో ఫ్లయింగ్ టీమ్ న ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు సంబంధిత విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి చేశామని విద్యుత్ శాఖ కార్యనిర్వాక ఇంజనీరు వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఇటలీ కాన్ఫరెన్సో ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ డా పి ధర్మచంద్రా రెడ్డి, డిఎస్పీ ఎం రామబాబు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి కొండలరావు, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ కె శ్రీనుబాబు తదితర అధికారులు హాజరయ్యారు.

## డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



**విజయనగరం టౌన్, మే 8, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. జీవన్ రాణి బుధవారం రాత్రి విజయనగరం జిల్లాలో ఉన్న డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో బాగంగా ఆమె డాక్టర్స్ డ్యూటీ, వైద్య సిబ్బంది యొక్క సమయపాలన పరిశీలించారు. ఓపీ రికార్డులు, హెల్త్ యఫ్ .ఆర్. యస్, ను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ లో ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ యొక్క వివరాలు నమోదు చేస్తున్నది లేనిది, మందుల నిలవల రికార్డులు, మాత శిశు సంరక్షణ సేవలు, ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశిలించారు. కార్యక్రమాలన్నీ శత శాతం పూర్తి చెయ్యాలని, ప్రాథమికఆరోగ్యకేంద్రంలో ప్రతి నెల ఈఈడీలో గుర్తించిన గర్భినిలను సుపర్వైజరి స్టాఫ్ వాళ్ళతో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రవానికి వొచ్చేటట్టు వారిని మోటివేట్ చేసి సుఖ ప్రసవాలు చెయ్యాలని హై రిస్క్ గర్భినిలను గుర్తిచి వారిని డాక్టర్స్ పర్యవేక్షణలో ప్రసవం అయెంతవరకు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు ఇచ్చెల ఆరోగ్య విద్యనూ అందించాలని వ్యాది నిరోధక టీకాలు '0' డోస్ వెయ్యాలని ఆదేశించారు. అలాగే గ్రామస్థాయిలో ఆశలు,ఆరోగ్య కార్యకర్తలు యం.యల్.హెచ్.పి లు వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రతల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఎవరికైనా వడ దెబ్బ తగిలితే వారిని తక్షణమే ఆసుపత్రికి తీసుకువచ్చి తగిన చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు. ఆమె తో పాటు సీసీ చంద్ర శేకర్ రాజు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు .

## ప్రపంచ గొప్ప మానవతా సంస్థ...

# రెడ్ క్రాస్ సంస్థ



**బొబ్బిలి,మే 08: మేజర్ న్యూస్:** రెడ్ క్రాస్ ప్రపంచ మానవతా సంస్థని సరిహద్దులకు అతీతంగా ఐక్యత, సేవ, మానవతా సంబంధాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రపంచానికి సేవలందిస్తున్న సంస్థ రెడ్ క్రాస్ అని రోటరీ జిల్లా అధ్యక్షులు, రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబెర్ జె సి రాజు అన్నారు. బొబ్బిలి రోటరీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ నేపథ్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనా%శీ%ట్ జయంతిని గురువారం క్లబ్ అధ్యక్షులు, రెడ్ క్రాస్ లైఫ్ మెంబెర్ సిందిరి శ్రీనివాస్ రోటరీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీల ప్రసూతి వైద్యులు డాక్టర్ శ్రావణి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ మానవత్వాన్ని సజీవంగా ఉంచుదాం అనే స్ఫూర్తితోప్రపంచ రెడ్ క్రాస్ సంస్థ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. 190 పైగా దేశాలలో అత్యంత దుర్భరంగా ఉన్నవారికి సహాయం చేయటానికి ప్రపంచ రెడ్ క్రాస్ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగామానవతా సూత్రాన్ని పాటిస్తూనే విపత్తులనుండి ఉపశమనం,ఆరోగ్య సేవలు, రక్త దానం శిబిరాలు మరియు అత్యవసర సహాయాన్ని అందిస్తూ 3 పర్యాయాలు నొబ్లె శాంతి బహుమతి ని అందుకున్న సంస్థ రెడ్ క్రాస్ ని దాని వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనట్ చిరస్మరణీ యుడని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబెర్స్ శివ కాంత్, కృష్ణ మోహన్ ప్రవీణ్ కుమార్, అవినాష్, అలజంగి చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి సెంట్రల్ పార్క్ 'మ్యూజికల్ ఫౌంటెన్'



**విశాఖపట్నం, మే 8, మేజర్ న్యూస్:** గత కొంత కాలంగా నిలిచిన మ్యూజికల్ ఫౌంటెన్ తిరిగి సుమారు రూ 22.50 లక్షల రూపాయల వ్యయంతో తిరిగి ఈరోజు విశాఖ దక్షిణ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ లు కలిసి సంయుక్తంగా ఈరోజు పునః ప్రారంభించడం జరిగింది. నూతన పాటలతో రూపొందించిన ఈ ఫౌంటెన్ సెంట్రల్ పార్క్ కు వచ్చే సందర్శకులకు అదనపు ఆకర్షణగా ఉంటుందని చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. దీనివల్ల పార్కుకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్ కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు

## చదువుకు వయసు అడ్డు కాదు

### 71ఏళ్ల హోమియో వైద్యుడు డాక్టర్ జ్ఞానానంద ప్రతిభ

### సాంస్కృత భారతి రెండేళ్ల కోర్సు .. ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణి



**విశాఖపట్నం, మే 8, మేజర్ న్యూస్:** నేడు ఆయన రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్, ఏడు పదులు దాటిన వయసు ఆయనది. ఎక్కడో మూల కూ ర్చొని హరే రామ హరే కృష్ణ అనుకునే వయసు ఆయనది. ఆయనకు ఆ 71 ఏళ్ల వయసు అడ్డు రాలేదు. సంకల్పము పట్టుదల ఉంటే వయసుతో సంబంధం లేదనుకున్నారు. అదే దృక్పథముతో చదువుపై ఆసక్తి పెంచు కున్నారు. ఒకవైపు ఈ వయసులో వైద్యుడిగా సేవలందిస్తూ నిత్యం చదువుపై దృష్టి పెట్టారు. ఆ సంకల్పతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన సాంస్కృత భారతి రెండేళ్ల కోర్సు ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఆయన ఎవరో కాదు. శ్రీకాకుళం జిల్లా కవిటి గ్రామానికి చెందిన కరణం గా మంచి పేరు సంపాదించిన బందరు మోహనాంగరావు పుత్రుడు ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ బి జ్ఞానానంద. అయితే ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రథమ శ్రేణి పొందిన డాక్టర్ బందరు జ్ఞానానంద మాట్లాడుతూ, చదువుకు వయసుతో సంబంధం లేదని, చదువుకునే ఆసక్తి ఉంటే ఇలాంటి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కష్ట సాధ్యం కాదన్నారు. నేటి యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి సమాజానికి ఉపయోగపడే భావి పౌరులుగా తయారవ్వాలన్నది ఆకాంక్ష అన్నారు. అయితే ప్రస్తుతం విజయనగరం, హైదరాబాద్ ప్రాంతా ల్లో వైద్య సేవలు అందిస్తున్నాం అన్నారు. ఇక నెలలో ఒక రెండు రోజుల పాటు నా సొంత గ్రామమైన కవిటి లో వైద్య సేవలు అందిస్తున్నానని భవిష్యత్తులో 365 రోజులు ఇక్కడే ఉండి సేవలు అందించేందుకు ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించిన డాక్టర్ బి జ్ఞానానందకు చిన్నాన్న రిటైర్డ్ హెడ్ మాస్టర్ బందరు ఉమా మహేశ్వరరావు, కవిటి గ్రామ ప్రజలు ఆరంగి రాజు బెందాళం చిట్టిబాబు దిక్కల నారాయణ కిమ్మోజు కుమార్ స్వామి తారకేశం నరసింహమూర్తి ఆచారి అనుపోజు తులసీదాస్ విశ్వబ్రాహ్మణ కమిటీ పెద్దలు అభినందించారు.

## పసుపంలో రామాలయ ప్రతిష్ట కార్యక్రమం



**పూసపాటిరేగ, మే 8, మేజర్ న్యూస్:** మండలంలోని పసుపాం గ్రామంలో కోదండ రామాలయ నిర్మాణానికి ప్రతిష్టా కార్యక్రమం శాస్త్రోత్తంగా గురువారం జరిగింది. గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో పురాతన రామాల యాన్ని తొలగించి ఈదురుగా ఉన్న స్థలంలో కోదండ రామాలయ నిర్మాణానికి నిర్ణయించడంతో వేద పండితుల సమక్షంలో ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి కలస పూజ తో పాటు గణపతి పూజతో నిర్వహించి కలశ చక్రం తో పాటు శ్రీ చక్రం వంటివి వేద పండితుల నడుమ ప్రతిష్టించగా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ విచ్చేసిన భక్తుల్లో భక్తి భావం పరవశింపజేసింది. ప్రతిష్టా కార్యక్రమం ముగియడంతో ఉండడంతో ఆలయ నిర్మాణ పనులు, శిల్పకళ వంటి విగ్రహ నిర్మాణాలు సర వేగంగా కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బుడా చైర్మన్ తెంటు



**బొబ్బిలి, మే 08: మేజర్ న్యూస్:** బొబ్బిలి అర్బన్ డెవ లప్మెంట్ అథారిటీ(బుడా) చైర్మన తెంటు లక్ష్మునాయుడు గురువారం పలు కార్య క్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ మేరకు బొబ్బిలి మండలం నరసింహుని పేట గ్రామం లో రెడ్డి సత్యంనాయుడు కుమారుడి వివాహం వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదిం చారు. అనంతరం బాడంగి మండలం బాడంగి గ్రామంలో కొడుకుళ్ళ వెంకట నరసింహమూర్తి కుమారుడు వెంకట సత్యనారాయణ మూర్తి ఉపనయనం హాజరవ్వడం జరిగింది. అలాగే రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామం శ్రీ శ్రీ శ్రీ పార్వతమ్మ పేరంటాలు విగ్రహం ఆవిష్కరణ గ్రామ పెద్దల పిలుపు మేరకు వెళ్ళి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకోవటం జరిగింది.

## గంజాయి రవాణా కేసులో ముద్దాయి అరెస్టు



**రామభద్రపురం, మే 8 (మేజర్ న్యూస్):** గత ఏడాది చివరలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డ నింధితుల్లో 6వ ముద్దాయిని పట్టుకొని గురువారం అరెస్టు చేసినట్లు బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఒడిషా నుంచి అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా చాకచక్యంగా పట్టుబడిన కేసులో 9 మందికి అయిదుగురు అప్పట్లోనే పట్టుబడగా మిగతా నింధితుల కోసం గాలిస్తున్నామని ఈ క్రమంలోనే స్థానిక బైపాస్రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న దిలివుసరా బారిక అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇతనిది ఒడిషా రాష్ట్రం కొరాపుట్ జిల్లా పొట్టంగి తాలూకా పొండలు గ్రామానికి చెందిన వాడుగా గుర్తించావ ఎన్నారు. ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి కోర్టుకు తరలిస్తున్నట్టు తెలిపారు. మిగిలిన ముద్దాయిలను కూడా పట్టుకునేందుకు నిఘా ముమ్మరం చేస్తున్నామన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహాల ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మే 08, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం లక్ష్మీనారాయణపురం గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రశిష్ఠ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. ముందుగా ప్రముఖ నాడీ జ్యోతి ష్యులు, శ్రీ సర్వమంగళ దేవి పీఠాధిపతి మురపాక కాళిదాసు శర్మ యాజి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేద మంత్రో చ్ఛరణల మధ్య విగ్రహాల ప్రతిష్ట జరిగింది. అనంతరం ఆలయ కమిటీ వారికి 10,000 రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమలక్ష్మీపురం, మే 8 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల వై టి సి భవనంలో ఉన్న గిరి శిఖర గర్భిణీల వసతి గృహాన్ని గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం సందర్శించారు. అక్కడ ఉన్న గర్భిణీలతో మాట్లా డుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు నడవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేసుకోవాలని సూచించారు. వారి వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం



**గరుగుబిల్లి, మే 8, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈమేరకు శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యా ర్థులకు గురువారం క్రీడా పోటీలను నిర్వహించారు. అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంధా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



**పార్వతీపురం, మే 08 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ నేల 9 వ తేదీన బైపాస్ రోడ్ లో గల భాస్కర్ డిగ్రీ కళాశాలలో జరగబోయే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 10 బహుళ సంస్థల ప్రతినిధులు పాల్గొని అర్హులను ఎంపిక చేస్తారన్నారు. 10వ తరగతి నుండి పీ.జీ వరకు చదివిన యువతి యువకులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి అర్హతను బట్టి రూ.10,000/- నుండి 20,000/- వరకు వేతనం లభిస్తుంది అన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుతో నేలతల్లి బాగవుతుంది: షణ్ముఖరాజు



**గుమ్మలక్ష్మీపురం, మే 8, మేజర్ న్యూస్:** రైతులు నవధాన్యాల సాగుతో నేలతల్లి సారవంతమై బాగవుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి. షణ్ముఖరాజు తెలిపారు. గురువారం గుమ్మలక్ష్మిపురం మండలం, ఇరీడి రైతు సేవ కేంద్రం వద్ద నవధాన్యాల సాగు - నేలతల్లి బాగు' అనే నినాదంతో పిఎండిఎస్ 300 నవధాన్యాల కిట్లను ప్రతి పంటకు 100 కిట్ లను తయారు చేయించారు. ఈ నవ ధాన్యాలు వరి పంటకు ముందు తేలికపాటి దుక్కులు వేసుకొని, ఈ నవధాన్యాలు ఎకరానికీ 12 కేజీలు చొప్పున వేసుకోవడం వల్ల, నేలలో గల సూక్ష్మజీవులు వృద్ధి చెందటానికి,అన్ని రకాల మొక్కల వేర్లు భూమిలోకి వెళ్ళటం వల్ల నేల గుల్లభారి నేలలో నీటి సంగ్రహణ శక్తి పెరిగి వర్షాభావ పరిస్థితుల్లోను పంటల సాగుకు అనువైన వాతావరణాన్ని ఏర్పడుతుందని అన్నారు.అలాగే ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తే మన ఆరోగ్యాలు, భూమి తల్లి బాగుంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం టి.ఎల్ వై. గణేష్ శరత్ చంద్ర, వ్యవసాయ శాఖ సహాయకులు ఏ. శివ, ఎంటీ లు ఎల్.నరసింహ, జీ.నిర్మల దేవి, డిల్లేశ్వర రావు, పరశురాం, వెంకటేష్, శ్రీవాణి, శ్రీహరి, ఊర్వశీ, సిబ్బంది పాల్గొన్నారు,

## శ్రీ ఎర్రకంచమ్మ గ్రామ దేవత అధికారిక నూతనఉత్సవ కమిటీ ఏర్పాటు



**పార్వతీపురం, మే 08, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణం జగన్నాథపురం గ్రామ ఇలవేల్పు శ్రీ ఎర్రకంచమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీని అధికారంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రతో పాటు రణభేరి చిన్నం నాయుడు, గేదెల సర్వేశ్వరరావు, వావిలపల్లి సూర్యనారాయణ, రాగోలు గంగరాజు, గేదెల రామారావు, వలిరెడ్డి జగదీష్ తదితరులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ పార్వతీపురంలో జరగబోయే శ్రీ ఎర్రకంచమ్మ, శ్రీ ఇప్పల పోలమ్మ అమ్మవార్ల పండగలను విజయవంతం చేయడానికి యువత నడుం బిగించాలన్నారు. ముఖ్యంగా జగన్నాథపురం యువత శ్రీ ఎర్రకంచమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఎన్నడూ జరగని విధంగా జరిపించాలని సూచించారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా కమిటీ సభ్యులంతా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

## జేఎస్ ఎంటర్‌ప్రైజస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మే 8, మేజర్ న్యూస్:** పార్వతీపురం మండలం పెదబొండపల్లి రోడ్డుకు సమీపంలో ఉన్న జె.ఎస్ఎంటర్ప్రైజెస్ ను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయచంద్ర రిబ్బన్ కత్తిరించి వ్యాపారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన యజమానికి తన ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి




**గుమ్మలక్ష్మీపురం, మే 8, మేజర్ న్యూస్:** జిఎం వలస మండల కేంద్రంలో ఉపాధిపై కూలీలకు పనులు ఇవ్వకుండా మండల సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు భూతాల మోహన్ రావు మాట్లాడుతూ, ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ ఉపాధి పనులు, ఫారం ఫండ్ పనిలు మాత్రమే చేయాలని బలవంతంగా చేయించేందుకు ఎంపీడీవో, ఉపాధి హామీ సిబ్బంది ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఏప్రిల్ ఒకటికి ముందు ఫారం ఫండ్ పనులు చేయించారని, అయినా కావాలనే కూలీలను ఇబ్బంది గురిచేయడానికి ఫారం ఫండ్ పనులు చేయండి లేకపోతే మానేయండి అని ఎంపీడీవో బాధ్యతారాహితంగా సమాధానం చెప్పారని, ఇది సరికాదని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు ఉపాధి కూలీలకు ఎటువంటి ఆటంకం లేకుండా పని కల్పిస్తున్నామని ప్రకటనలు చేస్తుంటే దానికి అనుగుణంగా జిఎంవలస మండల ఉపాధి అధికారులు గానీ, ఎంపీడీవో గాని చేయడం లేదని అన్నారు. వెంటనే ఉపాధి కూలీలు కోరుకున్నచోట పనులు కల్పించాలని, లేకపోతే వచ్చే సోమవారం మొత్తం గ్రామంలో ఉన్న వెయ్యి మంది కూలీలను కదిలించి పెద్ద ఎత్తున ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.




## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు అంకితభావంతో పనిచేయండి

### ఎమ్మెల్యే విజయచంద్ర




**పార్వతీపురం, మే 08, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు అంకితభావంతో పనిచేస్తూ వేతనదారులకు పనులు కల్పించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా ఉపాధి హామీ పీడీ కార్యాలయం నుంచి జారి అయిన నియామక పత్రాలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. వీరిలో పార్వతిపురం మండలం సూడిగం గ్రామ క్షేత్ర సహాయకులుగా సారధి లోకేశ్వరరావును, కృష్ణ పల్లి గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకులుగా కంద్యాన సావిత్రిను జాయినింగ్ ఆర్డర్ కాపీలను అందించారు. ఈ మేరకు నియామక పత్రాలు అందుకున్న క్షేత్ర సహాయకులు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పనులు గుర్తించడంతోపాటు వేతనదారులకు సకాలంలో పనులు కల్పించి ఆ పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఉద్యోగిని ఈ కూటమి ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. విధుల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా మీ పైఅధికారులను, తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 8 మేజర్ న్యూస్:** మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని వై.టి.సి (యూత్ ట్రైనింగ్ సెంటర్) లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని అన్నారు. ఆ దిశగా మీకు ఈ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, నాయకులు నందివాడ కృష్ణ బాబు, వెంపటాపు భారతి, తాడంగి రామారావు, అడ్డాకుల నరేష్, నిమ్మక సింహాచలం, రాజేష్, చిన్న, సుబ్బలక్ష్మి, శిక్షణ కేంద్ర నిర్వాహకులు రాజేష్, వై టి సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**బొబ్బిలి,మే 8: మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ మెమో 57 ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం ద్వారా డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పోస్ట్ కార్డ్ ద్వారా తమ అభ్యర్థన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎస్. రవి, కె. సింహాచలం, ఐ. మోహన్, నటశేఖర్, శ్రీను కె. శ్రీను పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న అన్నా క్యాంటీన్ ఆహార పదార్థాలు



**నెల్లిమర్ల, మే 8, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల అన్నా క్యాంటీన్ సిబ్బంది నిర్వాహకం వల్ల పేదలకు అందాల్సిన ఆహార పదార్థాలు పక్కదారి పడుతున్నాయని బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ చెప్పారు. స్థానిక బిజెపి కార్యాలయంలో గురువారం జనసేన మండల అధ్యక్షులు పతివాడ అచ్చింనాయుడు, నాయకులు మజ్జి రాంబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నడిపేన నారాయణ మూర్తితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లో పేదలకు పట్టెడు అన్నం పెడదామని సదుద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారని చెప్పారు. అయితే నెల్లిమర్ల అన్నాక్యాంటీన్ లో టిఫిన్ భోజనం పేదలకు అందకుండా పక్కదారి పడుతుందని చెప్పారు. అన్నా క్యాంటీన్ లో పార్శిల్ కట్టే నిబంధన లేకున్నాను సిబ్బంది కొంతమందికి పార్శిల్ చేస్తున్నారని చెప్పారు. దీంతో పేదలకు ఆహారం అందడం లేదని చెప్పారు. ఉదయం టిఫిన్ 9 గంటలకు వరకూ, మధ్యాహ్న భోజనం 12 నుంచి 2 గంటలు వరకూ ఉండాల్సి ఉన్నా కేవలం అరగంటలో పూర్తవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ నిర్వహణ అధ్వానంగా ఉండడం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని చెప్పారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు ఆహార పదార్థాలు సక్రమంగా అందేవిధంగా చూడాలని కోరారు.

## నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం



**చీపురుపల్లి మే 8 మేజర్ న్యూస్:** నందమూరి తారక రామారావు అభిమానుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మీల్స్ పంపిణి కార్యక్రమం గురువారం పట్టణంలో ప్రారంభించారు. నందమూరి అభిమానుల మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. తమ సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు పేదలకు భోజనం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి సేవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు మొసలకంటి లక్ష్మణరావు, నాగులాపల్లి నారాయణరావు, సభ్యులు సారంపాటి సాయికుమార్, చందక చిన్నం నాయుడు, సమాధుల కనకరాజు లెంక గోవింద్, ముదిలి హరిబాబు, బురాడా కూర్మారావు, మీసాల రాజశేఖర్, గురాన నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వంచించిన నిందితుడికి 10సం.ల కఠిన కారాగార శిక్ష : ఎస్పీ జిందల్



**బొబ్బిలి,మే 08: మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషనులో 2022వ సంవత్సరంలో నమోదైన ప్రేమ పేరుతో వంచించి, అత్యాచారంకు పాల్పడి, పెండ్లికి నిరాకరించిన కేసులో నిందితుడు బొబ్బిలి మండలం సీతయ్యపేట గ్రామానికి చెందిన దివనాపు అఖిల్ అంబేత్కర్ (29 సం.లు)కి విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె కోర్టు జడ్జి శ్రీమతి ఎన్.పద్మావతి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.15వేలు జరిమాన విధిస్తూ మే 8న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. బొబ్బిలి మండలం సీతయ్యపేట గామానికి చెందిన నిందితుడు దివనాపు అఖిల్ అంబేత్కర్ (29 సం.లు)అనే వ్యక్తి పాచిపెంట మండలానికి చెందిన ఒకామెను ప్రేమిస్తున్నానని నమ్మించి, వంచించి, శారీరకంగా అనుభవించి, పెండ్లికి నిరాకరించినట్లుగా ఇచ్చిన ఫిర్యాదుతో బొబ్బిలి పోలీసు స్టేషనులో 2022సం॥ఎలో అప్పటి బొబ్బిలి ఇన్స్పెక్టరు ఎం.నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టుచేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. న్యాయస్థానంలో నిందితుడు దివనాపు అఖిల్ అంబేద్కర్ నేరంకు పాల్పడినట్లుగా సాక్ష్యాలు నిరూపితం కావడంతో విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎ.డి.జె. కోర్టు న్యాయమూర్తి ఎన్.పద్మావతి 10సం.లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.15 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుతరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎన్.శకుంతల వాదనలు వినిపించగా, బొబ్బిలి ఇన్స్పెక్టరు కే.సతీష్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు హెడకానిస్టేబుల్ ఎం.మన్మధరావు, సి.ఎం.ఎస్.2 కానిస్టేబుల్ సిహెచ్.సౌజన్య సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్షపడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ అభినందించారు.

## ఓ ఇంజినీర్ ఎటూపోవట్లేదు ఈ నీరు

### అధికారులు ఇటు వైపు దృష్టి పెట్టండి



**బొబ్బిలి, మే 08: మేజర్ న్యూస్:** మండలంలోని ముత్తా వలస బస్ స్టాప్ నుంచి ముత్తా వలస గ్రామాలకు వెళ్లే రహదారి మీదుగా తోటపల్లి కుడుకాలువ రావడం జరిగింది. ఆ సమయంలో ముత్తా వలస గ్రామ ప్రజలు మరియు రహదారి చోధకులు వెళ్లే విధముగా వంతెన నిర్మాణం చేయడం జరిగింది. ఆ వంతెనకు ఇరువైపులా రోడ్డు కన్నా ఎత్తు తక్కువగా వేయడం వల్ల ఏమాత్రం వర్షం పడిన నీరు ఉండిపోతూ ముత్తవలస గ్రామ ప్రజలకు మరియు రహదారి చోధకులకు ఇబ్బందులు జరుగుతున్నాయి. మరియు నీరు ఎండకు ఇంకుపోయి బురదగా తయారవడం వలన టు వీలర్ ప్రయాణికులు బైక్ స్కిడ్ అయి చాలామంది పడి గాయాల పాలవుతున్నారు. ఇటు ఇరిగేషన్ అధికారులైన అటు ఆర్ అండ్ బి అధికారులైన ఈ విషయమై దృష్టి పెట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. మరియు విజయనగరం జిల్లా పార్వతీపురం మన్యం జిల్లా రాకపోకలకు అనుగుణముగా ఉండే రహదారి మరియు ఈ వంతెన మీదుగా పార్వతిపురం మన్యం జిల్లాకు వెళ్లేందుకు అతి తక్కువ మార్గం వలన చాలామంది ప్రయాణికులు ఈ రహదారి మీదిగే వెళ్లడం జరుగుతుంది. కావున ఈ మా ముత్తా వలస ఒక గ్రామాన్నే కాకుండా మిగతా గ్రామం తాలూకా ప్రజలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం: శంబంగి



**రామభద్రపురం, మే 8 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు కావస్తున్నా సంక్షేమ పథకాల ఊసెత్తకుండా ప్రజలను మోసం చేశారని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. గత ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు పరుగులు పెట్టిస్తామని వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు వాటిని మరచిపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500లు, బీసీ, ఎస్టీ, ఎస్టీలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు ఊసే ఎత్తలేదని అన్నారు. రెడ్బ క్ పేరుతో అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బొబ్బిలి నియోజకవర్గంలో ఇప్పటివరకు చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరగలేదని ఆరోపించారు. రామభద్రపురం నుంచి బొబ్బిలి రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే లేరని విమర్శించారు. ప్రభత్వంపై అన్ని వర్గాల ప్రజలు విసుగుచెంది ఉన్నారని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు మళ్లీ ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కావు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్య ఆపరేషన్ సింధూర్: ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి మే 8 మేజర్ న్యూస్:** పహల్గాంలో ఉగ్రవాదుల చర్యకు ప్రతి చర్య ఆపరేషన్ సింధూర్ సరైనదని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకట్రావు అభిప్రాయపడ్డారు. ఆయన విలేకరులతో గురువారం మాట్లాడారు. పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అంత మొందించడమే అంతిమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు వెళ్లిన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత్ ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదుటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని, భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం, ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## మూడు దశాబ్దాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం



**మెలియాపుట్టి, మే 8, మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి మండలంలో ఎస్.ఎల్. పురం గ్రామ పంచాయతీలో టీజీ రోడ్డు నుండి గంగన్నపేట వయా ఎస్ఎల్ పురం వరకు రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజారాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. PMJANMAN పథకము ద్వారా రూ. 2కోట్ల 65 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే మెలియాపుట్టి మండలం నేల బొంతు నుండి అనంతగిరి నుండి రింపి బీటీ రోడ్డుకు 1.90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆల్ ఆంధ్ర రోడ్డు నుండి కొత్తపేట రోడ్డు వరకు ప్రధానమంత్రి జన్మన్ నిధులు 92 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదగా రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనలో మారుమూల గ్రామాలకు రహదారుల సౌకర్యం తో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే కోటి రూపాయలతో గోకర్ణ పురం బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి గోడ ఎండయ్య, మాజీ ఎంపీపీ చలానా మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, హనుమంతు చంద్రశేఖర్, ఏరుసు శ్రీనివాస్ రెడ్డి,బసవ భాస్కర్ రెడ్డి బసవ పరమేశ్వర రెడ్డి, సర్పంచి ప్రతినిధి ఆర్ వాసు, మాడుగుల భానుజీరావు, పలువురు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ



**పలాస, మే 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆపదలో ఉన్న మహిళలకు అనగా గృహహింస, అత్యాచారాలు,యాసిడ్ దాడులు,బాలికలపై లైంగిక వేధింపులు,బాల్యవివాహాలు,మహిళలు బాలికలు కిడ్నాప్,మహిళలపై సైబర్ నేరాలు ఇలాంటి బాధిత మహిళలకు చేయూత అందించేందుకు గాను వన్ స్టాప్ సెంటర్ ను ప్రారంభించింది.ఈ వన్ స్టాప్ సెంటర్ యొక్క పోస్టర్ ను గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆవిష్కరించారు.ఈ వన్ స్టాప్ సెంటర్ లో బాధిత మహిళలకు వైద్య సహాయము అందించుట,కౌన్సిలింగ్ నిర్వహించుట,తాత్కాలిక ఆశ్రమం కల్పించుట,రక్షణ కల్పించుట మరియు న్యాయ సహాయం కల్పించుట జరుగుతుంది.ఈ వన్ స్టాప్ సెంటర్ నుండి ఎవరైనా సహాయం పొందవలసిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## ఉపాధి వేతనదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, మే 8, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం శ్రీకారం చుట్టారు. మార్గమధ్యలో చీపురుపల్లి వద్ద ఉపాధి హామీ వేతన దారులను కలిసి మాట్లాడారు. వారి సమస్యలను ఎమ్మెల్యే ఎంజీఆర్ కు వివరించారు. పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వేసవి దృష్ట్యా చల్లని సమయాలలో పనిచేయాలన్నారు. ఆయనతో పాటు కూటమి నాయకులు ఉన్నారు.

## తలసేమియా బాధితుల కోసం రెడ్‌క్రాస్ రక్తమార్పిడి కేంద్రం

**- ఆన్‌లైన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభోత్సవం**



**శ్రీకాకుళం, మే 8, మేజర్‌న్యూస్:**ప్రపంచ రెడ్‌క్రాస్, ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాధితుల కోసం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఏర్పాటు చేసిన రక్తమార్పిడి కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు అబ్దుల్ నజీర్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐఏఎస్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చేపట్టిన సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం రక్తమార్పిడి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మెరుగైన వైద్య సేవలందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కోసం ఈ కేంద్రాలు తోడ్పడతాయని చెప్పారు. యువత పర్యావరణ పరిరక్షణలోనూ చురుకుగా పాల్గొనాలన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి బుధవారం తలసీమియా బాధిత పిల్లలకు రక్తమార్పిడి జరుగుతుందని, అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రాను పోను రవాణా ఖర్చులు, పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురికి రక్త మార్పిడి చేయగా, శివాని గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌కి చెందిన 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బాధితులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ డి. పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష , జిల్లా అగ్నిమాపకాధికారి మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనిత, డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి. మల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ డాక్టర్ కె. సుధీర్, ట్రెజరర్ కనుగుల దుర్గా శ్రీనివాస్, నిక్కపన్న, చిన్మయి రావు, పి. శ్రీకాంత్, ఎం. కళ్యాణ్ చక్రవర్తి, కేకేవి పురుషోత్తమరావు, నూక సన్యాసిరావు, రాజేంద్ర కర్ణాలు, పెంకి చైతన్య, సురంగి మోహన్ రావు, డాక్టర్ జి ఆర్ శ్రీకాంత్, కె సచిత్ర, డాక్టర్ ధర్మాన లక్ష్మీనారాయణ , ఇతర అధికారులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, తలసీమియా బాధితుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కలిగి ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**



**పలాస, మే 8, మేజర్‌న్యూస్:** వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అనే ఉద్దేశంతో ప్రభుత్వం వారు మనమిత్ర యాప్ ను ప్రవేశపెట్టారు.ఈ విషయమై గురువారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో అన్ని సచివాలయం ల కార్యదర్శులతో జరిగిన సమావేశంలో కమిషనర్ రామారావు మాట్లాడుతూ మన మిత్ర యాప్ ద్వారా మన ఇంటి నుండే మన ఫోన్ ద్వారా ప్రభుత్వ సేవలు అన్నింటిని పొందేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వారి వారి సచివాలయాల పరిధిలో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మనమిత్ర యాప్ పై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా కార్యదర్శులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అనగా జనన మరణ సర్టిఫికెట్లు,ఆస్తిపన్ను చెల్లించుటకు, కుళాయిలు కనెక్షన్ తీసుకొనుటకు, రిజిస్ట్రేషన్లు చేయించు కొనుటకు,కుల ధృవీకరణ పత్రాలు పొందుటకు ఇలా ప్రతి వ్యక్తికి అవసరమైన అన్ని సేవలు కూడా ఈ యాప్ ద్వారా ఇంటిలో నుండే సర్వీసులు పొందుటకు గాను అవకాశం కలదని కమిషనర్ రామారావు తెలిపారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు సేవలు ఎనలేనివి

**-పురుషోత్తపురంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**



**సరుబుజ్జిలి, మే 8, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిల్లి అప్పలనాయుడు స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ బానిస కాకుండా క్రీడల పై దృష్టి సారించాలని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పేరుతో పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. బ్రిటిష్ పరిపాలన అనంతరం ఎన్నికల నిర్వహించిన తర్వాత నగిరి కటకం నియోజకవర్గం పేరుతో తొలి ఎమ్మెల్యేగా కీ:శే కిల్లి అప్పలనాయుడు గెలుపొందారున్నారు. బ్రిటిష్ పరిపాలన ఎదుర్కొనడంలో గౌతు లచ్చన్న కు సన్నిహితంగా మాజీ ఎమ్మెల్యే ఉంటూ ఎన్నో ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని దేశానికి ఎనలేని సేవలు అందజేశారని తెలిపారు. బీసీల అభ్యున్నతికి అప్పట్లోనే బీజం వేశారని గుర్తు చేశారు. జిల్లాకు ఎన్నో సేవలు అందించిన అప్పలనాయుడు పేరు చిరస్మరణీయమన్నారు.డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు కిల్లి సిద్ధార్థ, కిల్లి లక్ష్మణరావు, కిల్లి లక్ష్మీ గోవిందరావు, గున్ను నరసింహ మూర్తి, కిల్లి హరికృష్ణ, క్రికెట్ పోటీల నిర్వహకులు కిల్లి జగన్మోహనరావు (చిట్టి ) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నీలమ్మ తల్లి సంబరాలు

**ఆమదాలవలస రూరల్, మే 8, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస



మండలంలోని దూసిపేట గ్రామంలో మూడు రోజులుగా గ్రామ దేవత నీలమ్మ తల్లి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ ఏటా వైశాఖ మాసంలో అమ్మవారి సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. దూసి గ్రామంలో ఉన్నటువంటి నీలమ్మ తల్లి గ్రామ దేవత అమ్మవారిని గ్రామస్తుల ఆధ్వర్యంలో రథంపై ఊరేగింపుగా గ్రామానికి తీసుకొని వస్తారు. దూసిపేట గ్రామంలో అమ్మవారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై దేవరను ప్రతిష్టించి పూజలు చేపడుతారు. ఆలయ అర్చకుడు దూసి బైరేగి బుగత అమ్మవారిని ఆచారం ప్రకారం గ్రామస్తులకు అప్పగిస్తారు. గ్రామస్తుల నిబంధన ప్రకారం కుటుంబాల వారీగా అమ్మ వారికి పూజలు చేపట్టి ముత్రాటలు అందించి చల్లదనం చేసి, మొక్కులు చెల్లిస్తారు. నాలుగు రోజులపాటు అమ్మవారిని పూజించి అనంతరం మేళతా ళాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై దూసి గుడికి అమ్మవారిని తీసుకువెల్లి యధా స్థానంలో ప్రతిష్టిస్తారు. ఈ నాలుగు రోజులపాటు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంటుంది. బంధువులు రాకతో గ్రామంలో ప్రతి ఇల్లు పండగ వాతావరణం నెలకొంది. అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ఘనముగా అమ్మవారి వేడుకలు

**మెలియాపుట్టి, మే 8, మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి మండలంలోని పెద్ద



లక్ష్మీపురం లోని శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయం పై చిత్రకళను అభివృద్ధి పరచడంతో పాటు నూతనముగా అమ్మవారి పాదాలను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన లూకలాపు లోహితచ్యుడు, జ్యోతి తన సొంత నిధులతో అభివృద్ధి పరిచారు.గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి, పసుపు నీళ్ల ముత్రాటాలతో అమ్మవారికి చల్లదనం చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు నృత్యం పోటీలు



**డుంబ్రిగుడ, మే 8,మేజర్ న్యూస్:**మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు నృత్యం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందంజ ఉండాలని ఆమె చెప్పారు. ప్రధానంగా విద్యార్థులకు తల్లితండ్రులు ప్రోత్సహించి గ్రంథాలయాల్లో పంపేందుకు శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. నిర్వహించిన నృత్యం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపుల వర్షం బీభత్సం



**డుంబ్రిగుడ, మే 8,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గురువారం ఉరుములు మెరుపుల వర్షం బీభత్సం గా సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసింది. దీంతో వేసవి తాపానికి ఉక్కిరి బిక్కిరి అయిన మండల కేంద్ర వాసులు కాస్త ఉపశమనం పొందారు. బీభత్సంగా ఉరుములు మెరుపులతో గంటపాటు ఏకధాటిగా వర్షం కురవడంతో మండల కేంద్రం పరిధిలోగల పలు గ్రామాల రహదారులు జలమయం అయ్యాయి. ఉరుములు, మెరుపులు, పిడుగుల ధ్వనులకు మండల కేంద్ర వాసులు భయభ్రాంతులకు గురవక తప్పలేదు.

## పీసా కమిటీ అవగాహన సదస్సును విజయ వంతం చేయండి

**వినియోగదారుల ఫోరం మండల అధ్యక్షుడు చిట్టిబాబు.**



**చింతపల్లి, మే8, మేజర్ న్యూస్:**పీసా కమిటీ అవగాహన సదస్సును విజయ వంతం చేయాలని వినియోగ దారుల ఫోరం మండల అధ్యక్షుడు పనసల చిట్టిబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడారు .ఈనెల 10వ తారీఖున (శనివారం) స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించ తలపెట్టిన పీసా కమిటీ అవగాహన సదస్సుకు సమత చీఫ్ కోఆర్డినేటర్ సతీష్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని,ఈ కార్యక్రమానికి చింతపల్లి,జీకే వీధి మండలాల కు చెందిన గిరిజన ప్రజలంతా హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఈ సందర్భం గా ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామ సచివాలయాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో



**పద్మనాభం,మే 8,మేజర్ న్యూస్:**పద్మనాభం మండలంలోని రేవిడి, పాండ్రంగి గ్రామపంచాయతీలలో గురువారం స్థానిక ఎంపీడీవో ఎమ్.విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ సర్వే కార్యక్రమాలు, సర్వేల పురోగతి,రికార్డులు పరిశీలన మొదలగు తనిఖీలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు,ంసచివాలయ సిబ్బందికి సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. రేషన్ కార్డులకు సంబంధించి తగు సూచనలు సలహాలు చేయడం జరిగినది.

## బాల్యవివాహాల నిరోధమే కిశోర వికాసం లక్ష్యం

**- ఐ సి డి ఎస్., ఏ సిడిపిఓ రామలక్ష్మి**



**చింతపల్లి, మే 8, మేజర్న్యూస్:**బాల్య వివాహాలు జరగకుండా, కిశోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కలిగించడమే లక్ష్యంగా కిశోర్ వికాసం, వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ రామలక్ష్మి అన్నారు. మండలం లోని మల్లవరం,కృష్ణాపురం గ్రామల లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు గౌరీ, విజయ కుమారి, గౌహరున్నీషా ల ఆధ్వర్యంలోగురువారం ,కిషోర్ వికాసం, వేసవి సెలవుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు కిషోర్ బాలికలు బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండా లన్నారు. కిశోర బాలికలు తోటి బాలికలతో కలసి బాల్యవివాహాల వలన కలిగే అనర్ధాలపై చర్చించు కోవా లన్నారు. అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నియంత్రిం చ వచ్చున్నారు.. గ్రామ స్థాయిలో ఉన్న అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంరక్షణ అధికారినిలు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై అంగన్వాడీలు, కిషోర్ బాలికలతో కలసి ర్యాలీ నిర్వహించారు.ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అలివేలు మంగ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**అరకులోయ, మే 8, మేజర్న్యూస్:** కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం గురువారం రాత్రి కమనీయంగా సాగింది. స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుకొని ఉన్న కళ్యాణ మండపం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం వైభోగంగా జరిపించారు.నిత్య కళ్యాణం లో భాగంగా వేకువజామునే శ్రీ వెంకటేశ్వరస్వామి అలివేలు మంగ పద్మావతి అమ్మ వార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన గావించారు.స్వామి, అమ్మవార్లను సర్వాభరణాలతో అందంగా అలంకరించారు.శ్రీ వెంకన్న కళ్యాణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర, శ్రీ వెంకన్న ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెట్టెలి. దాసుబాబు, శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల కమిటీ చైర్మన్ ఎస్.బాలకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈనెల 8వ తేదీ గురువారం ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు పదో తేదీ వరకు కొనసాగుతాయి.

## నేత్రపర్వంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కాళ్యాణం

**విశాఖపట్నం, మే 8, మేజర్న్యూస్:**అల్లిపురం శ్రీ వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కాళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాబాయి పర్యవేక్షణలో నేత్ర పర్వంగా జరిగింది.శ్రీదేవి భూదేవి సమేతడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముందుగా దేవస్థానం చుట్టూ పల్లకిలో ఊరేగించారు. అనంతరం స్వామి వారిని కల్యాణ వేదికపై వేంచేయించారు.శ్రీ స్వామివారిని నయనానందకరంగా అలంకరించారు.ఆలయ కళ్యాణ మండపంలో జరిగిన స్వామి వారి కళ్యాణంకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ శ్రీనివాసుని కల్యాణ వేడుకను చూడముచ్చటగా నిర్వహించారు. జీలకర్ర బెల్లం,తాళి, తలంబ్రాలు వంటి ఘట్టాలు పండితులు అత్యంత వేడుకగా జరిపారు. ఆలయ అర్చకులు గొడవర్తి వీర రాఘవాచారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ంకళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు ఈ నెల 13వరకు శ్రీ స్వామివారి కల్యాణోత్సవాలుఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాబాయి తెలిపారు.



## గర్భవతులు విధిగా టిఫా స్కానింగ్ లు చేయించుకోవాలి

**- డాక్టర్ వాసవి**



**చింతపల్లి, మే 8, మేజర్న్యూస్:** గర్భవతులు విధిగా టిఫా స్కానింగ్ లు చేయించుకో వాలని స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ప్రసూతి వైద్య నిపుణురాలు (గైనకాలజిస్ట్) డాక్టర్ వాసవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడారు మహిళలు, గర్భవతులు, బాలింతలు వివిధ ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి రావడం జరుగుతుందన్నారు. తాను బాధ్యతలు తీసుకున్న ఈ రెండు మూడు రోజులలోనే అనేక సమస్యలతో ఉన్న గర్భిణీలు బాలింతలను గుర్తించడం జరిగిందన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి గర్భిణీలు అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందని గ్రహించడం జరిగిందన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా ఆసుపత్రు లకు వస్తున్నప్పటికీ చాలా మంది గర్భవతులు స్కానింగ్ చేయించుకోవడంలో ఆసక్తి కనబరచడం లేదని గుర్తించి నట్లు ఆమె తెలిపారు. గర్భవతులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇందులో భాగంగాగర్భవతులు 18 నుంచి 22 వారాల సమయంలో టిఫా స్కానింగ్ (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనామలీస్) చేయించుకోవలసిన అవసరం ఉందన్నారు. దీనివలన గర్భంలో అభివృద్ధి చెందు తున్న పిండం స్థితి తెలుసు కొనే అవకాశం ఉంటుంద న్నారు. స్కానింగ్ లు చేయించు కోవడం వలన గర్భస్థ పిండం స్థితిగతులను ముందస్తుగా తెలుసు కుని రాబోవు ప్రమాదాలను గుర్తించి, నివారించుకొనే అవకాశం లేకపోలే దన్నారు. గర్భస్థ కాలంలో విధిగా మూడుసార్లు స్కానింగ్ లు తీసుకు నేటట్లు గర్భిణీలకు అవ గాహన కల్పించాలన్నారు. గర్భిణీ లకు కుటుంబ సభ్యుల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. గర్భస్థ సమయంలో గర్భిణీలు ఒత్తిడికి గురి కాకుండా తగినంత విశ్రాంతి తీసుకో వడం తోపాటు పౌష్టికాహారం తీసుకో వాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉప కేంద్రాల ద్వారా వైద్య సిబ్బంది అంది స్తున్న ఆరోగ్య సేవలతో పాటు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్ప కుండా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో గర్భిణీ అని తెలిసిన వెంటనే సమీప ఆరోగ్య ఉప కేంద్రా ల లో తమ పేర్లు నమోదు చేయిం చుకొని, ఎం సి పి కార్డు పొందా లన్నారు అదే క్రమంలో ముందు జరిగిన ప్రసవాల వివరాలు ఎం సి పి కార్డులో నమోదు చేయించు కోవాలని సూచించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలతో పాటు , పౌష్టిక ఆహారం తీసుకొంటూ, తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. గర్భవతులు గర్భస్థ కాలంలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడంతో పాటు ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ వాసవి సూచించారు.

## మన్యంలో దంచి కొట్టిన వాన

- తడిసి ముద్దయిన మన్య ప్రాంతం
- వర్షపు నీటితో పొంగి పొర్లిన మురుగు కాలువలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం



**చింతపల్లి, మే8, మేజర్న్యూస్:** మన్య ప్రాంతంలో గురువారం వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం వరకు ఎండతో మండిన మన్య ప్రాంతం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం కావడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన కుంభవృష్టి వర్షంతో, మన్య ప్రాంతం తడిసి ముద్దయింది. దీంతో మురుగు కాలువలు అన్ని వర్షపు నీటితో పొంగి పొర్లాయి.లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.వేసవికాలంలో కురు స్తున్న ఈ అకాల వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేసవికాలం మధ్యాహ్నం నుంచి వర్షా కాలం అనే రీతి గాను, కుంభవృష్టిగా కురుస్తున్న ఇటువంటి వర్షాల కారణంగా మన్య ప్రాంతం వేసవికాలంలోనూ శీతల వాతావరణాన్ని సంతరించు కుంటుంది. దీంతో ప్రతిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేసవి తాపానికి గురైన మన్యప్రాంతవాసులు మధ్యాహ్నం నుంచికురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన శీతల వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ఉపశమనాన్ని పొందుతున్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి పునః విగ్రహ ప్రతిష్ట



**నర్సీపట్నం, మే 8, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ స్వామి అయ్యప్ప పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తన సతీమణి చింతకాయల పద్మావతి తో పాటు, వారి కుమారుడు చింతకాయల రాజేష్ . దివ్యశ్రీతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెల్లవారుజాము 5 గంటలకు సంకల్పం, యంత్ర పూజ, గర్త న్యాసం, రత్న న్యాసం, ద్రవ్య నిక్షేపణం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం ఉదయం 6:54 నిమిషాలకు ఉత్తర నక్షత్రం – వృషభ లగ్నములో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాసం, జీవన్యాసం, కుంభాభిషేకం, దీక్షావిమోకము, ధ్వజావరోహణం, శాంతిపఠనం తదితర శాస్త్రీయ కార్యక్రమాలలో స్పీకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రాలతో స్పీకర్ దంపతులకు ఆశీర్వచనం చేశారు. అనంతరం గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా శైవ ఆగమ సంప్రదాయంలో తూర్పుగోదావరి జిల్లా పెడపర్తికి చెందిన యలమంచు కృష్ణమూర్తి శివాచార్య గారి నేతృత్వంలో నిర్వహించబడిందని చెప్పారు. 40 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు పెదిరెడ్ల సత్యనారాయణ సహకారంతో తన మిత్రబృందం కలిసి ఆలయ నిర్మాణం చేపట్టారని, అప్పట్లో కూడా యలమంచు కృష్ణమూర్తి శివాచార్య చేతుల మీదుగానే ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించబడిందని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ వారి చేతుల మీదుగానే విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించబడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు దుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ఆలయానికి తానే అందించానని, మిగతా కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించబడ్డాయని తెలిపారు. అనంతరం స్పీకర్ దంపతులు యలమంచు కృష్ణమూర్తి శివాచార్య ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు ఆపదలో అండగా జనసేన పార్టీ ఉంటుంది

**– జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణం**



**వి మాడుగుల, మే 8, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఎప్పుడు జనసేన పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ అన్నారు. మండలంలోని ఘాట్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం క్రియాశీల సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని రాయపరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 52 00 క్రియాశీల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క మాడుగుల మండలంలోని 3000 పైగా సభ్యత్వ లు చేయడం జరిగిందన్నారు. ఇంకా మరిన్ని సభ్యత్వాలు నమోదుకు కృషి చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు వల్ల సభ్యులకు పార్టీ అనేక విధాలుగా సేవలు అందజేయనుందని తెలిపారు. అంతేకాకుండా ప్రమాద బీమా కూడా వర్తిస్తుందన్నారు. పెండింగ్ లో భీమాల నగదు ఆరు నెలల్లో అకౌంట్లోకి జమ అవుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందని. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఏటువంటి సమస్యలున్న తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గట్రెడ్డిశివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, అశోక్ కుమార్, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి పై అవగాహన కార్యక్రమం




**పాయకరావుపేట, మే 8, మేజర్‌న్యూస్:** ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి పై తుని పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో తుని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు రోటరీ క్లబ్ మెంబెర్స్ మరియు పలువురు స్వచ్ఛంద సేవా యువకులు కలసి తలసేమియా చిన్నారులు మరియు వాళ్ళ తల్లితండ్రులతో పాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తుని రోటరీ క్లబ్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.దీనిలో భాగంగా " 80" మందికి పైగా రక్తదాతలు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పుష్పరమావాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనేక మంది పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు.ఒక తలసేమియా చిన్నారికి సంవత్సరానికి దాదాపు 18 మంది రక్తదాతలు అవసరం పడతారని వారికి నెలకి 1 నుండి 2సార్లు రక్తం మార్పిడి చేయాల్సి ఉంటుందని తెలిపారు. దీనిలో భాగంగా తుని మమత హాస్పిటల్ నందు నెలకు 50 మందికి పైగా తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి ,మందులు మరియు వారికి కావాల్సిన వైద్యసదుపాయాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్ మంగరాజు,సెక్రెటరీ ఎన్.వీర్రాజు, ట్రెజరర్ కె. కిషోర్ రెడ్డి మరియు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జన సైనికులకు సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ



**పాయకరావుపేట, మే 8, మేజర్‌న్యూస్:** జనసేన నాయకులు తోట నగేష్ గురువారం జనసేన క్రియాశీలక సభ్యత్వం పొందిన జన సైనికులకు సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ టూరిస్టుల పై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పిఓకే లోని 9 ఉగ్రవాద స్థావరాల పై వైమానిక దాడులు నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను హతమార్చి భారత్ సైన్యం దీటైన సమాధానాన్ని ఇచ్చిందని తెలిపారు. భారత్ సైన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణలో భాగంగా పిల్లలకు ఆటలు శిక్షణ



**అచ్యుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం శాఖ గ్రంధాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లోభాగంగాలో విజ్ఞాన వేసవి శిబిరానికి వచ్చిన పిల్లలకు స్థానిక వైబ్రేరియన్ డి కోటేశ్వరరావు కప్పగంతులు శిక్షణ ఇస్తున్నారు అంతే కాకుండా రన్నింగ్ జంపింగ్ హై జంపింగ్ లాంటి శిక్షణా కేంద్రం నుండినేర్చుకుని వివిధ రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు అనంతరం వచ్చిన చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిధులలో కూటమి ప్రభుత్వం పెద్ద స్కాం



**మునగపాక, మే 8, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణ పేరిట 230 కోట్లు రూపాయలు కుంభ కోణానికి తెరతీసిందని అన్నారు . యలమంచిలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యు.వి.రమణ మూర్తిరాజుఆదేశాల మేరకు మండల వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బొడ్డెడ చెల్లయ్య నాయుడు,జిల్లా యస్. సి సెల్ అధ్యక్షులు పిల్లి అప్పారావు జడ్పిటిసి సోంబాబు,మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ నిధులతో కుట్టు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళా కుట్టు శిక్షణలు ప్రారంభించి వెనుకబడిన సామాజిక వర్గాల నిధులను లూటీ చేయడానికి కుట్టు మిషన్ల శిక్షణ నిదర్శనమని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది లబ్దిదారులను ఎంపిక చేసి ప్రతీ ఒక్కరికి కుట్టు మిషన్కు 4,300 రూపాయలు శిక్షణకు 3,000 రూపాయలు చెల్లిస్తున్నారని ఈ విధంగా చూస్తే లక్ష మంది లబ్దిదారులకు రూ.73 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని, అయితే టెండర్లు 230 కోట్ల రూపాయలకు ఎలా ఆహ్వానించారని అన్నారు..కేవలం కుట్టుమిషన్లు, శిక్షణ పేరిట 167 కోట్లు రూపాయల ప్రజాధనాన్ని కూటమి నాయకులు స్వాహా చేస్తున్నారని ఇటువంటి కుంభ కోణాలకు పాల్పడుతూ బీసీలను ఉద్ధరిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు కూటమి నేతలు ఊదర కొట్టడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు..బీసీలపై కపట ప్రేమ నటిస్తూ వారి ఓట్లతో అధికారాన్ని దక్కించుకున్న చంద్రబాబు సర్కార్ ఇటువంటి కుంభ కోణాలకు తెరలేపడం ప్రజలు గమనిస్తున్నారని. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా అమరావతి రాజధాని పేరిట సరికొత్త డ్రామాలు ఆడటం, డైవర్షన్ పాలిటిక్స్ కి నిదర్శనమని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఉదోగ్యాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువత ఓట్లు కొల్లగొట్టారని , పించన్లు, రేషన్ కార్డులు, పక్కా ఇళ్ల నిర్మాణం ఎక్కడని ఆయన ప్రశ్నించారు. తల్లికి వందనం , పీజురీయింబర్స్మెంట్ లను వెంటనే నిధులు విడుదల చేయాలి ఇంజనీరింగ్, మెడిషన్ వంటి చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ రాక పోవడంతో అనేక మంది తల్లిదండ్రులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.. కుట్టు శిక్షణపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ప్రజాధనానికి రక్షణ కల్పించాలని మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గారికి వినతి పత్రాలు అందజేస్తామని బీసీ నాయకులు పేర్కొన్నారు.. సమావేశంలో మునగపాక జడ్పిటిసి సభ్యులు పెంటకోట సోమ సత్యనారాయణ , మునగపాక మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు , మునగపాక ఎంపిటిసి బోడకుర్తి గణేష్ , మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డేడ లిల్లీ , అరబుపాలెం ఎంపిటిసి బొడ్డేడ బుజ్జి , గణపర్తి గ్రామ సర్పంచ్ చదరం నాయుడు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రావికమతంలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ



**రావికమతం, మే 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు గురువారం కూటమి నాయకులు భూమి పూజ చేశారు. విశ్వ బ్రాహ్మిన్ కాలనీలో గొంప ఎంపీటీసీ నిధులు మూడు లక్షల రూపాయలు తో నిర్మించనున్న ఆలయ పునర్ నిర్మాణానికి, రావికమతం పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సచివాలయం ప్రహరీ గోడ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పంతం – పాక్ టెర్రరిజం అంతం

**– మాజీ మంత్రి అవంతి**



**ఆనందపురం, మే 8, మేజర్‌న్యూస్:** త్రివిద దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయ వంతం చేసినందుకు త్రివిద దళాలు కు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు శుభాకాంక్షలు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై ఆయన స్పందిస్తూ పెహల్గాం అమాయక ప్రజల పై మతం అడిగి మరీ విచక్షణా రహితంగా కాల్పులు జరిపి చంపి భారత స్త్రీలతో వెళ్ళి మోదీ కి చెప్పుకోండి అని అనడంతో తమ భర్తలు ను కోల్పోయిన భార్యలు వెళ్ళి మోదీ కి చెప్పడంతో భారత ప్రధాని మోదీ మేము టెర్రరిజం కి వ్యతిరేకం మా యుద్దం పాకిస్థాన్ దేశంతోనో పాలకులు తోనో ప్రజలు తోనో కాదు మా యుద్దం ప్రపంచానికి పట్టిన టెర్రరిజం అనే భూతం తో అని వారు చేసిన దాడి ఘటనకు ప్రతి స్పందన గా "ఆపరేషన్ సిందూర్" పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్లో టెర్రరిస్టులు ఏర్పాటు చేసుకున్న 9 క్యాంప్ లపై వైమానిక దాడులు జరిపి 100 మంది టెర్రరిస్టులతో పాటు వారి ఉగ్రవాద కార్యకలాపా స్థావరాలను ధ్వంసం చేయడం జరిగింది.మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి దేశ ప్రజలను రక్షించుకోవాలి అంటే ఇలాంటి కఠినమైన చర్యలు తప్పకుండా భవిష్యత్తు లో కూడా తీసుకోవాలని టెర్రరిజం పై పోరాటంలో దేశం అంతా ఒకె తాపిపై నిలిచి అండగా నిలబడటం గర్వించదగ్గ విషయం అని మాట్లాడారు. అనంతరం భారత మాతా కి జై మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు పలికారు.

## స్వయం సహాయక బృందాల ద్వారా రైతులకు బ్యాంక్ రుణాలు

**– డీజీఎం నరసింహ కుమార్**



**అనందపురం, మే 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ వ్యవసాయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఇదివరకు 10 లక్షలు లోన్ తీసుకున్న వారికి ఇప్పుడు 20 లక్షలు వరకు అతి తక్కువ వడ్డీతోసదుపాయం కల్పిస్తామని, తక్కువ సమయంలో రుణం, వ్యవసాయం బంగారం కు రుణాలు కల్పిస్తామని, లక్ష రూపాయలు బంగారానికి 85000 రుణం అందిస్తామని గ్రామాల్లో మాత్రమే ఇవి అందుబాటులో ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. మంచి సేవలను బ్యాంక్ అందిస్తున్న తరుణంలో రైతులు భూమికి సంబంధించి సరైన పత్రాలు నిర్మిత సమయంలో అందించినట్లయితే తక్కువ సమయంలో రుణాల అందిస్తామని స్వయం సహాయక బృందాల ద్వారా వ్యాపార అవసరాలకు ప్రతి సంవత్సరం బ్యాంకు ద్వారా వ్యవసాయాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే సంవత్సరం లోపు తీసుకున్న రుణాలకు వడ్డీ సకాలంలో తెలిస్తే అత్యవసర రుణాలకు ఆస్కారం ఉంటుందని, మరల రుణాలకి అప్లై చేసుకున్న తక్షణ సదుపాయం బ్యాంక్ కల్పిస్తుందని, కిసాన్ తత్కాల్ పథకం ద్వారా 50% రుణ సదుపాయం సకాలంలో అందిస్తారని సంబంధించిన పనిముట్లు రైతులు రుణాల ద్వారా పొందవచ్చు. కిసాన్ క్రెడిట్ కార్డ్స్ వ్యవసాయానికి సంబంధించి ప్రశాంత్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు ప్రతి సంవత్సరం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ 0 వడ్డీ రాయితీతో రుణాలు అందిస్తారని తెలిపారు. కాలు రైతులకు కూడా రుణ సదుపాయాలుకు మార్గదర్శకాలు ఉన్నాయని పంట దిగుబడి అంచనాల ప్రకారం ప్రతి రైతుకు వ్యవసాయం సంబంధించిన రుణాలు అందజేస్తామని, బ్యాంక్ అధికారులు సంప్రదించినట్లయితే తప్పు సమయంలో రుణాల పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం నరసింహ కుమార్, ఏజి ఎం పీయూష్, బ్రాంచ్ మేనేజర్ ఉమాపతి,మండల ఏవో సంధ్యరత్నప్రభ, ఏపిఎం ఆదినారాయణ, ఎఫ్ ఐ డిపార్ట్మెంట్ ఆర్వో భాస్కర్, చీఫ్ మేనేజర్ క్రెడిట్ అబ్దుల్ అలీమ్, ముఖ్య అతిధులు శ్రీ నాదు నారాయణరావు, కే రెడ్డి బాబు, మీసాల సత్యనారాయణ, సూర్యనారాయణ వెంకట్రావు అప్పలనాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ పేరుతో పర్యావరణ ధ్వంసం ఆపాలి

**– ఎం.జగ్గు నాయుడు**

**– సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి**



**ఆనందపురం, మే 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీలోని ఇచ్ఛాపురం గిరిజన గ్రామం దెయ్యాల మెట్ట కొండలను సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, గ్రామ ప్రజలతో కలిసి దెయ్యాలమెట్ట కొండను, ప్రజల వ్యవసాయ భూములను, పంట తోటలను పరిశీలించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ క్వార్ట్ జైట్ గనుల నిక్షేపాలు వెలికితీతకు రాష్ట్ర ప్రభుత్వం అగ్నిసముఖ్ ప్రైవేట్ లిమిటెడ్ అను సంస్థకు 15 ఎకరాలు కొండ భూములను 20 సంవత్సరముల లీజుకు కట్టబెట్టేందుకు సిద్ధపడుతోందని, ప్రభుత్వం ఈ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కొండ పరిసర భూముల్లో గిరిజన ప్రజలు వరి, కొబ్బరి, మామిడి ,జీడి మామిడి ,అరటి, మునగ తదితర పంటలను సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మైనింగ్ వల్ల వ్యవసాయం, పంటలు పూర్తిగా దెబ్బతింటాయి. ఈ ప్రాంత ప్రజల ఉనికికి ,జీవనోపాధికి ప్రమాదం ఏర్పడుతుంది.పశుసంపదకు, వన్యప్రాణులకు హాని జరుగుతుంది. త్రాగునీరు, భూగర్భజలాలు, వ్యవసాయనీరు, గాలి కలుషితం అవుతాయి. ప్రజలు రోగాల బారిన పడతారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే మండలం కుసులవాడ పంచాయతీ చిన్నయ్య పాలెం గ్రామ పరిధిలో మైనింగ్ కు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు తిరస్కరించారు. అయినా ప్రభుత్వం తన ప్రయత్నాలను విరమించకుండా ఈసారి ఇచ్ఛాపురం గిరిజన గ్రామ కొండలను మైనింగ్ కు ఎంచుకోవడం దుర్మార్గం. కొండలను, పర్యావరణాన్ని కాపాడుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి గెలిచిన టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు హామీలు మరిచి కొండలు మైనింగ్ కు అనుమతులు ఇవ్వడం ప్రజలను వంచించడమేనని అన్నారు. సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ,పార్లమెంటు సభ్యులు ఎం శ్రీ భరత్ వెంటనే జోక్యం చేసుకొని మైనింగ్ అనుమతులను రద్దు చేయించాలని, తమను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల పక్షాన నిలవాలని డిమాండ్ చేశారు.

## శ్రీశ్రీ కూటి కొండమ్మ పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారులి



**వి మాడుగుల, మే 8, మేజర్‌న్యూస్:** జాలంపల్లి లో గ్రామ దేవత అయినటువంటి శ్రీ శ్రీ కూటి కొండమ్మ పండగ జాలంపల్లి లొ అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ దారా మల్లేశ్వర చిన్ని ఉపసర్పంచ్ బోరా లక్ష్మీ చిన్న మాజీ ఎంపీటీసీ బాణం భీమన్న దొర మాజీ సర్పంచ్ పల్లా శ్రీనివాసరావు పల్లా నాయుడు బాణం శ్రీనివాస దొర కోన అప్పారావు పల్లా చిన్న నమ్మి బాలరాజు చల్లా సత్యనారాయణ చల్లా సూరిబాబు ఎక్స్ చైర్మన్ గొర్లి అప్పలనాయుడు బోడి రాజబాబు మురికితి ముత్యాల నాయుడు పల్లా సత్తిబాబు చైర్మన్ బొర రాజారావు గుమ్మడి అప్పారావు గ్రామ పెద్దలు యువకులు నాయకులు కమిటీ సభ్యులు అందరి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది తరలివచ్చారు తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు 14 గ్రామాలు కు గ్రామ దేవ అయినటువంటి శ్రీ శ్రీ కోటి కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలో నిలబడి పాలాభి షేకాలతో నెయ్యాభిషేకలూతో భక్తులు దర్శించుకున్నారు రాత్రికి ఏర్పాటు చేసిన తప్పుడు గుళ్ళు కోలాటాలు చిటికెల భజనులు దిమిసి నాట్యాలు వినోద కార్యక్రమాలకు అలరించాయి.

## ముగ్గురు రైస్ పుల్లిగ్ ముఠా సభ్యులు అరెస్ట్

**– 10 లక్షలు నకిలీ దొంగ నోట్ల స్వాధీనం**



**నర్సీపట్నం, మే 8, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూరల్ సి .ఐ రేవతమ్మ కు వచ్చిన నమ్మకమైన సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ ఎస్.ఐ. రాజారావు గారు, గొలుగొండ ఎస్.ఐ. మరియు సిబ్బంది నెల్లిమెట్ట జంక్షన్ సమీపంలోని బుచ్చంపేట వైపు వెళ్లే రహదారిలోని రాతి పణుకు వద్ద రైడ్ చేసి రైస్ పుల్లింగ్ కాయిన్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుజుకి సెలెరియో కారు (AP 39EW 9681) అక్కడ నిలిపి ఉండగా, ఐదుగురు అనుమానితులు గుర్తించామని పోలీసులు తెలిపారు. పోలీసుల రైడ్ లో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా. మరో ఇద్దరు అనుమానితులు పోలీసులను చూసి పరారయ్యారు.పట్టుబడిన ముగ్గురు అనుమానితుల వద్ద నుంచి రూ.2,60,000 విలువైన అసలు కరెన్సీ రూ. 10 లక్షల నకిలీ నోట్లను మరియు సుజుకి సెలెరియో కారు మరియు మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఈ నకిలీ నోట్లు అమెజాన్లో "చిల్డ్రన్స్ బ్యాంక్" పేరుతో ఆర్డర్ చేసి తెప్పించగా, వాటిని నిజమైన నోట్లు అని నమ్మించి, రైస్ పుల్లింగ్ పేరుతో మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఈ ముఠా అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకొని డబ్బు సంపాదించే లక్ష్యము తో నకిలీ కరెన్సీ ఉపయోగించేందుకు యత్నించినట్లు వెల్లడించారు.

**ఈ కేసులో ప్రధాన ముద్దాయిలు:** నిమ్మల మనోహర్ తండ్రి గోపాల రావు ప్రదీప్ నగర్, విజయనగరం, తమ్మినేని సుమంత్ కుమార్ తండ్రి రంగా రావు, వి.టి. ఆగ్రహం, విజయనగరం, నిమ్మల మన్మద తండ్రి గోపాల రావు ప్రదీప్ నగర్, విజయనగరం. చెందినవారు ఉన్నారు ఈ కేసులో: A1 పై ఇప్పటికే 5 కేసులు ఉన్నాయి, ఇతను పరారీ లో ఉన్నాడు, A3 పై 2 కేసులు ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రైస్ పుల్లింగ్ కాయిన్ కు మహిమలు ఉన్నాయి అనేది కేవలం భూటకం మాత్రమే ఎవరు మోసపోవద్దని, కొంత మంది అమాయక ప్రజలు కోట్ల డబ్బులు సంపాదించాలనే దురాశతో ఈ రైస్ పుల్లింగ్ కాయిన్ ముసుగులో పడుతున్నారు. చివరికి డబ్బులు పోగొట్టుకొని రోడ్డు మీద పడుతున్నారు. అని మోసగాళ్లు అమాయక ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేసుకొని, "ఈ కాయిన్ లక్షలు- కోట్ల విలువైనదిగా అమ్ముకుంటే ధనవంతులవుతారు" అనే మాయ మాటలతో మోసం చేస్తున్నారు చేస్తున్నారని ఈ మాయమాటలకు బలై చాలామంది తమ జీవితంలో కూడబెట్టుకున్న డబ్బును కోల్పోయి రోడ్డున పడ్డ ఉదాహరణలు ఉన్నాయి కావున ఇలాంటి మోసాలను నమ్మవద్దు అని తెలిపారు ఇటువంటి సంఘటన లు గాని నేరాలు గాని మీ దృష్టి కి వచ్చినట్లు అయితే అనకాపల్లి జిల్లా పోలీస్ ఎమర్జెన్సీ 112, 100, 1903 నెంబర్లకు ఫోన్ చేయవలిసిందిగా నర్సీపట్నం రూరల్ పోలీస్ వారి విజ్ఞప్తి. చేస్తున్నామని తెలిపారు.

## ప్రజలు భద్రత దృశ్య షేప్ స్టే అనే యాపను అందుబాటులోకి రావాలి

**– సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్**



**అచ్యుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** ప్రజల భద్రత దృష్ట్యా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులు మరియు అసాంఘి కార్యక్రమాలు పాల్పడే వ్యక్తులపైన నిగా పెట్టే నిమిత్తం ఈ యొక్క షేప్ స్టే అనే యాప్ ను అప్లికేషన్ ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అందులో భాగంగా ఈరోజు అచ్చుతాపురం పరిధిలోగల లాడ్జిలు,నా హొటల్స్ యొక్క యజమానులు పిలిచి వారి యొక్క మొబైల్ లో ఈ యొక్క అప్లికేషన్ డౌన్లోడ్ చేయించి జస్ట్ యొక్క వివరాలను ఏ విధంగా సేకరించాలని ట్రైనింగ్ అనేది ఇవ్వడం జరిగిందినీ అచ్చుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ తెలిపారు.

స్టాక్ బ్రోకింగ్‌లో హెచ్‌డీఎఫ్‌సీ

# 25 సంవత్సరాల వార్షికోత్సవం

**విశాఖపట్నం, మే 08, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ స్టాక్ బ్రోకర్లలో ఒకటైన హెచ్ డి ఎఫ్ సి సెక్యూరిటీస్, స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో తమ 25వ వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటుంది. సంవత్సరాలుగా, కంపెనీ భారతదేశంలోని మొట్టమొదటి సాంప్రదాయ స్టాక్ బ్రోకింగ్ సంస్థలలో ఒకటి గా ఆవిర్భవించటం నుంచి ఆవిష్కరణ ద్వారా శక్తి పొందిన డిజిటల్-ఫస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా రూపాంతరం చెందింది. ఈ ప్రయాణంలో, హెచ్ డి ఎఫ్ సి సెక్యూరిటీస్ టెక్నాలజీ మరియు కస్టమర్ అనుభవంలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టింది, ఇన్వెస్ట్‌రైట్ యాప్ మరియు యువ, డిజిటల్‌గా అవగాహన ఉన్న పెట్టుబడిదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మొబైల్-ఫస్ట్ డిస్కౌంట్ బ్రోకింగ్ ప్లాట్‌ఫామ్. హెచ్ డి ఎఫ్ సి స్కై ప్రారంభించడం ద్వారా ఇది ఉదహరించబడింది. 2000 సంవత్సరంలో కార్యకలాపాలు ప్రారంభించబడినప్పటి నుండి, హెచ్ డి ఎఫ్ సి సెక్యూరిటీస్ అద్భుతమైన వృద్ధిని సాధించింది, నిరంతరం కొత్త మైలురాళ్లను చేరుకుంది. కంపెనీ బ్రోకరేజ్ ఆదాయం రూ. 1,260 కోట్లకు పెరిగింది, ఇది కంపెనీ మొదట ప్రారంభమైనప్పుడు దాదాపు రూ. 3.5 కోట్ల నుండి పోల్చి చూస్తే గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది . అదేవిధంగా, మొత్తం ఆదాయం అద్భుతమైన వృద్ధిని కనబరిచింది, 25 సంవత్సరాల క్రితం రూ. 7.7 కోట్లతో పోలిస్తే, ఆర్థిక సంవత్సరాన్ని రూ. 3,265 కోట్లతో ముగించింది. సంస్థ దాని బాటమ్ లైన్‌లో గణనీయమైన మరియు స్థిరమైన మెరుగుదలను సాధించింది, పన్ను తర్వాత లాభం రూ. 1,125 కోట్ల రికార్డు స్థాయికి చేరుకుంది మరియు షేరుకు ఆదాయం (ఈపీఎస్) ఆల్-టైమ్ గరిష్ట స్థాయి 638కి చేరుకుంది. గత 25 సంవత్సరాలుగా మొత్తం కస్టమర్ బేస్ క్రమంగా పెరిగింది, ఇప్పుడు 6.8 మిలియన్లకు చేరుకుంది. హెచ్ డి ఎఫ్ సి సెక్యూరిటీస్ వృద్ధి కథలో కస్టమర్ కేంద్రీకృతం ఒక ప్రధాన అంశంగా మారింది .

## టైటాన్స్ స్టోర్‌లో పరిమళం తయారీ కేంద్రాలు

**విశాఖపట్నం, మే 08, మేజర్ న్యూస్ :** జ్ఞాపకాలను రేకెత్తించే శక్తివంతమైన మార్గాన్ని సెంట్ (సువాసన ) తో మాతృదినోత్సవ సందర్భంగా, టైటాన్ వరల్డ్ ఆ ప్రియమైన బంధాన్ని ఆమె ఎల్లప్పుడూ గుర్తుంచుకునే బహుమతితో, ఆమె ప్రేమ వలె కలకాలం ఉండే పరిమళంతో గౌరవించమని మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. ఆ శాశ్వత బంధాన్ని ఆలోచనాత్మకంగా తీర్చిదిద్దిన స్టోర్ లోపలి అనుభవం ద్వారా వేడుక జరుపుకుంటుంది. మే 10,11 తేదీలలో, భారతదేశ వ్యాప్తంగా 163 కి పైగా టైటాన్ వరల్డ్ స్టోర్‌లు ప్రత్యేకమైన పరిమళం తయారీ కార్యకలాపాలను నిర్వహించనున్నాయి. ఇది కస్టమర్‌లు తమ జీవితాల్లో అత్యంత ప్రియమైన మహిళ తమ తల్లితో చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడంలో సహాయపడటానికి రూపొందించబడింది. ఈ కార్యకలాపం అతిథులను సువాసన మిశ్రమం యొక్క కళలో పాల్గొనమని ఆహ్వానిస్తుంది, ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముఖ్యమైన నూనెలను ఉపయోగించి వ్యక్తిగతీకరించిన 50మిల్లీ లీటర్ల పరిమళం ను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. తల్లి మరియు బిడ్డల మధ్య సహకార ప్రయత్నం అయినా లేదా ఆమె కోసం ప్రేమగా సృష్టించబడిన ఆశ్చర్యకరమైన బహుమతి అయినా, ఈ ఆచరణాత్మక అనుభవం ఆనందం, జ్ఞాపకాలు, లోతైన అనుబంధాన్ని రేకెత్తించడానికి ఉద్దేశించబడింది, ఇవన్నీ అనుకూలీకరించిన సువాసనలో బాటిల్ చేయబడ్డాయి. ఈ స్టోర్ లోపలి కార్యక్రమం సాంప్రదాయ షాపింగ్‌కు మించి ఆకర్షణీయమైన, అనుభవపూర్వక రిటైల్ క్షణాలను సృష్టించడానికి టైటాన్ యొక్క నిరంతర నిబద్ధతతో సమలేఖనం చేయబడింది.

## శ్రీ శ్రీ చిట్టి పైడితల్లమ్మ మహోత్సవం వాలు పొస్టర్లు ఆవిష్కరణ



**అచ్చుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దుప్పితూరు గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ చిట్టిపైడితల్లమ్మ వారి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 19,20వ తేదీల్లో నిర్వహించనున్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక, క్రీడా కార్యక్రమాలకు సంబంధించి ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో కె.రాజేంద్రకుమార్ కలిసి శెట్టి చిరంజీవి పోస్టర్ ను గురువారం ఆవిష్కరించిన ఛైర్మన్ రవినాయుడు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సంఘీభావ, విజయోత్సవ ర్యాలీ




**గాజువాక, మే 8, మేజర్‌న్యూస్:** పాతగాజువాక కూడలిలో బాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కి సంఘీభావ, విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పెహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ఆడపడుచుల నుదుట కుంకుమ బొట్టు తుపాకీతో తుడిచేసిన ఉగ్రవాదులను అంతమొందించేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రదాని మోదీ నాయకత్వంలో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీరులో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంటకు భారత త్రివిధ దళాలు వైమానిక దాడులు జరిపి తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయన్నారు. వైమానిక దాడులకు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా కురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మహిళలు కావడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం అన్నారు. భారత దేశంలో ఉన్న నూట నలభై కోట్ల మంది భారతీయులు ప్రధాని మోదీ , సైనికుల వెంటే ఉన్నారని అన్నారు. నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, కృష్ణంరాజు, బొండా యల్లాజీరావు,రోహిణి, పావని, అనిత,మాజీ సైనికులు రౌతు గోవింద్, నాగేశ్వరరావు, ములకలపల్లి ప్రకాష్,హిందూ ధర్మ పరివార్ సంతోష్, బాస్కరబట్ల ప్రసాద్ శర్మ, కృష్ణారెడ్డి,రాజశేఖర్, ఈశ్వరరావు,వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డిని అభినందించిన వైసిపి నాయకులు



**గాజువాక, మే 8, మేజర్‌న్యూస్:** రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుగా ఇటీవలే నూతనంగా నియమితులైన పెందుర్తి మాజీ శాసనసభ్యుడు తిప్పల గురుమూర్తి రెడ్డిని గాజువాక నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షుడు మార్డుపూడి పరదేశి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. గురువారం నాడు తిప్పల గురుమూర్తి రెడ్డి నివాసంలో గురుమూర్తి రెడ్డిని గాజువాక నియోజకవర్గం వైసీపీ నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం తో రాష్ట్ర వై సి పి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలికలుగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలో పని చేసి ఇచ్చిన బాధ్యతలు పూర్తిచేస్తూ అన్ని వర్గాల వారిని కలుపుకొని రాజమండ్రి పార్లమెంట్ పరిశీలనలో ఉన్న అన్నీ నియోజకవర్గాల సమన్వయ కర్తలతో మమేకమై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అన్ని నియోజకవర్గాలలో గెలుపు కు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం పల్లా చిన్నతల్లి,గోందేశీ మహేశ్వర రెడ్డి,గంగుళూరి రోజరాణి,కొయ్య భారతి, సంపంగి ఈశ్వర్ రావు, అండి బోయన అప్పారావు,పిట్టా రెడ్డి,గోందేశీ ప్రభాకర్ రెడ్డి,గోందేశీ అప్పలరెడ్డి,ములకలపల్లి వెంకటేష్,వాసా అప్పలరెడ్డి, గోందేశీ రాము, సుమన్,రాములు,కనక రాజు,బిల్లి ప్రకాష్ తదితరులు పాల్గున్నారు.


## సిరిపురం కరాచీ వాళ్ళ దగ్గర బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**విశాఖపట్నం, మే 8, మేజర్‌న్యూస్:**గురువారం ఉదయం సిరిపురం దత్ ఐలాండ్ దగ్గర ఉన్న కరాచీ వాలా డిపార్టుమెంటల్ స్టోర్ వద్ద బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు గార్ల పత్రిక విలేఖరుల సమావేశం జరిగింది.ఈ కరాచీ వాలా డిపార్టుమెంటల్ స్టోర్ యజమానులు మన దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు సింధు నది పరివాహక తీరంలోని కరాచీ అనే ప్రాంతంలో నివసించేవారని, అక్కడి నుండి వీరు విశాఖకు వలస వచ్చి ఇక్కడ స్థిరపడి ఈ డిపార్టుమెంటల్ స్టోర్ ను నడుపుకుంటున్నారు తప్ప వీరికి, పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.ఇటీవల కరాచీ స్టోర్స్ మీద జరిగిన దాడికి బీజేపీ కి కానీ, భారతీయ జనతా యువమోర్చాకు కానీ ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.




# ఘనంగా జైగురుదత్త హోమములు

**శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**
**డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్న ప్రసాధ వితరణ**
**అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**



**గరుగుబిల్లి, మే 8, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరి గాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, కాకడహారతి, తది తరపూజ కార్యక్రమాలు జరి గాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.అదేవిధంగా శ్రీ అనగా దేవి సహిత జైగురు దత్త హోమంలు కార్యక్రమమును వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహించారు.ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదం ను అంద జేయడం జరిగిందని తెలి పారు.ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహ కారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదంను స్వీకరించారు.

## తాళ్లపాలెం శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం




**కశింకోట, మే 8, మేజర్‌న్యూస్:** తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా 8 వ తేదీన బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ మరియు చదరంగం క్రికెట్ కళ్లగింతులాట, లూడో గేమ్ నిర్వహించడమైనది. 21 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు. పాల్గొన్న స్టూడెంట్స్‌ను ఉద్దేశించి గ్రంథాలయ అధికారి జగన్ మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తద్వారా తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమం జూన్ నెల 6 వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు,ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

## సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు క్రీడ సామాగ్రి పంపని




**అచ్చుతాపురం, మే 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ చైర్మన్ బి రవిచంద్ర నాయుడు అధ్యక్షతన విశాఖ ఉమ్మడి జిల్లాల క్రీడా సంఘాల ప్రతినిధులతో క్రీడలకు సంబంధించి అనేక అంశాలను చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు వి ఎం ఆర్ టిపి కమిషనర్ జీవి ఎం సి కమిషనర్ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవిచంద్ర నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. అదే విధంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ కు సంబంధించి గోపాలపట్నం హై స్కూల్ క్రీడాకారులకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా సామాగ్రిని చైర్మన్ కలెక్టర్ గణబాబు చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేయడం జరిగినది.